

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 203 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 25 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# ఏపీ ప్రజలకు మరో గుడ్ న్యూస్




**కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తాయి.**

**తాజాగా భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రూ. 6100 కోట్ల**

అమరావతి, డిసెంబర్ 24: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తాయి. తాజాగా భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రూ. 6100 కోట్ల రూపాయిలతో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీతోపాటు మిగతా..2లో

# ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం..




**కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు.**

**రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.**

సికింద్రాబాద్ కు చేరాల్సిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు ఇంకా రాలేదు. దీంతో ఈ ట్రెన్ కోసం చూస్తున్న ప్రయాణికులు అలాగే వేచి చూస్తున్నారు. మిగతా..2లో

# భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు



**దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు**

**భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం**

తిరుమల: తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి మిగతా..2లో

## జగన్ ఆ నిధులను దారి మళ్లించారు.. మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన ఆరోపణలు




- గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు.
- చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
- కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు.

పశ్చిమగోదావరి జిల్లా: చెత్తపై పన్ను వేసిన చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు నాయుడు..



తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాయంత్రం ఢిల్లీలోని కీలక కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో జరిగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. వాజ్‌పేయ్ రాజకీయ మార్గదర్శకత్వం, దేశభక్తి, వంటి అనేక సేవలను గుర్తు చేసుకునేందుకు ఈ వేడుక నిర్వహిస్తున్నారు.వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా ఆయనకు చంద్రబాబు నివాళులర్పించనున్నారు. ఆయన రాజకీయ ఆశయాలను కొనసాగించే క్రమంలో భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలను ఎలా పటిష్టం చేయాలనే అంశంపై చర్చలు జరగనున్నాయి. అయితే 1980 నుంచి 2004 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వాజ్‌పేయ్, ఆ సమయంలో బీజేపీని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని చెప్పవచ్చు. ఆయన నాయకత్వంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

## అల్లు అర్జున్-రేవంత్ రెడ్డి వ్యవహారంపై స్పందించిన తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై




- సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమన్న అన్నామలై
- రేవంత్ రెడ్డి మాటల్లో ఎక్కడా తటస్థత కనిపించడం లేదని విమర్శ
- సూపర్‌స్టార్‌గా అల్లు అర్జున్‌తో పోటీ పడేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా

## ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం




- మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు.
- తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ
- రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ

# వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

**గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయంటూ విమర్శలు**

**వర్సిటీల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

**కీలక సంస్కరణలకు కృషి**

అమరావతి:గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న



వివరాలు 2లో..

యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందర్భాల్లో చెప్పారు. ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు

# గుప్తనిధుల పేరుతో నయా మోసం..




**పురాతన ఆలయాలు, చారిత్రక నిర్మాణాలే లక్ష్యంగా కొందరు తవ్వకాలకు పాల్పడడం రోజూ చూస్తూనే ఉన్నాం.**

**గుప్తనిధుల కోసం పెట్టుబడి పెడితే 10 రెట్లు ఎక్కువ ఇస్తామంటూ ఆశజూపిన ముఠా**

గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపే ముఠాలు పెరిగిపోతున్నాయి. పురాతన ఆలయాలు, చారిత్రక నిర్మాణాలే లక్ష్యంగా

## జగన్ హయాంలో మరోస్కాం.. సంచలన విషయాలు బయటపెట్టిన రామ్మోహన్ నాయుడు

- తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు.
- రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు.
- కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు.



శ్రీకాకుళం: జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిగతా..2లో

# తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం




**దాదాపు 6 గంటల పాటు సాగిన సమావేశం**

**సమావేశం వివరాలను మీడియాకు వివరించిన బీఆర్ నాయుడు**

తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. పాలకమండలి నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తు చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలి స్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు కంపెనీల ప్రజంటేషన్ ను పరిశీలించామని, మిగతా కంపెనీల కాన్సెప్టులను కూడా పరిశీలించి మరో

## కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు



**రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి**

**అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు.**

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. మిగతా..2లో

# భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ..

- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపర్
- భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు.
- హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు
- 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది.

## శ్యామ్ బెనెగల్: కేసీఆం




హైదరాబాద్: భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, మిగతా..2లో

# భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హెూదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హెూటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

# గుప్తనిధుల పేరుతో నయా మోసం..

మొదటి పేజి తరువాయి

కొందరు తవ్వకాలకు పాల్పడడం రోజూ చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో కొందరు నేరస్థులు అతి తెలివిగా ప్రవర్తించడం చూస్తున్నాం. తాజాగా, ప్రకాశం జిల్లాలో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చింది. గుప్తనిధుల కోసం పెట్టుబడి పెడితే 10 రెట్లు ఎక్కువ ఇస్తామంటూ ఆశజూపిన ముఠా చివరకు.. రూ.6లక్షలు కాజేసింది. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గుప్త నిధుల కోసం గాలిస్తున్న ఓ ముఠా.. స్థానిక ప్రాంతానికి చెందిన సుబ్రమణ్యం అనే వ్యక్తిని కలిసింది. నల్లమలలో గుప్తనిధులు ఉన్నాయని చెప్పారు. అయితే వాటిని వెలికితీసేందుకు కొంచెం ఖర్చవుతుందని, పెట్టుబడి పెడితే గుప్తనిధులు సేకరించిన అనంతరం.. 10రెట్లు అధికంగా తిరిగి ఇస్తామని నమ్మించారు. పది రెట్ల నగదు అధికంగా ఇస్తామని చెప్పడంతో ఆశపడిన సుబ్రమణ్యం.. చివరకు వారికి రూ.6 లక్షలు సమర్పించుకున్నాడు. అయితే చివరకు తాను మోసపోయానని తెలుసుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 13 గంటల్లో కేసును ఛేదించారు. మార్కాపురంలో గుప్త నిధుల కోసం గాలిస్తున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

# ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం..

మొదటి పేజి తరువాయి

అయితే ఈ ట్రైన్ ఆరు గంటల ఆలస్యంగా నడుస్తుందని అధికారులు తెలిపారు. ఈ రైలు తిరుపతి నుంచి సికింద్రాబాద్ మీదుగా ఆదిలాబాద్‌కి వెళ్లాల్సి ఉంది. రైల్వే ట్రాక్‌పై పలు మార్పుల కారణంగా రైలు ఆలస్యం అవుతుందని అధికారులు ప్రకటించారు. దీంతో ఈ ట్రైన్ కోసం వచ్చి టిక్కెట్లను తీసుకున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఇతర ట్రైన్లు కూడా ఆలస్యం..

రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు. అధికారులు ఈ ఆలస్యం గురించి వివరించారు. రైల్వే ట్రాక్ పనుల కారణంగా ప్రస్తుత సమయంలో పలు మార్పులు అవసరం అవుతున్నాయని చెప్పారు. అందువల్ల సమయానికి కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు రావడం కష్టం అయ్యిందన్నారు. అధికారులు ప్రస్తుత పరిస్థితిని చెక్ చేస్తూ, రైలు త్వరగా ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు ప్రస్తుత పరిస్థితిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### ఏర్పాట్లు చేస్తున్నారా

అయితే సికింద్రాబాద్‌లో ఈ ట్రైన్ ఆలస్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఏవైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారా అనే దానిపై సమాచారం లేదు. ఈ ట్రైన్ ఆలస్యం వల్ల ఇతర రైలు ప్రయాణాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నేడు రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులు ఆయా ట్రైన్ల సమయాలను క్రమం తప్పకుండా చూసుకుని ప్రయాణం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# జగన్ హయాంలో మరోస్కాం.. సంచలన విషయాలు బయటపెట్టిన రామ్మోహన్ నాయుడు

మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం ఇవాళ(మంగళవారం) నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్కరణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# జగన్ ఆ నిధులను దారి మళ్లించారు.. మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన ఆరోపణలు

మొదటి పేజి తరువాయి

తాడేపల్లిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 1. 67 లక్షలు విలువగల మినీ ట్రాక్టర్లను పంచాయతీలకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో జగన్ సంపద కేంద్రాలను మూసివేసి రాష్ట్రాన్ని 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌లో నిల్వ ఉన్న రూ. 2092 కోట్లను దారి మళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

### రైతులకు అండగా ఉంటాం: మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ రైతు వ్యతిరేక పాలనకు నిరసనగా రైతులకు అండగా అందరం కలసి పోరాడామని తెలిపారు. తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణమండపంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి 72 శాతం పూర్తి చేశామని గుర్తుచేశారు. రైతులకు హెక్టారుకు రూ. 25 వేలకు పెంచి అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రైతులకు అన్నిరకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం

మొదటి పేజి తరువాయి

రెండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఆ నిర్ణయాలు ఇవే... ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం టీటీడీ నిర్వహణలో ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి జాతీయ హెూదా కల్పించాలని కేంద్రానికి లేఖ పంపాలని నిర్ణయం. జాతీయ స్థాయి హెూదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా సేవలు. టీటీడీ వైద్య విభాగంలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని నిర్ణయం అన్నప్రసాదం విభాగంలో 258 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయం ప్రముఖ బ్రాండెడ్ హెూటళ్ల యాజమాన్యాలకు తిరుమలలో క్యాంటీన్ టెండర్లు టెండర్ నియమావళి మార్చి ప్రముఖ హెూటళ్లకు కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం భక్తుల ఆరోగ్య రీత్యా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రారంభం ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులతో నిత్యం తిరుమలలోని ప్రైవేటు హెూటళ్లలో ఆహార పదార్థాల తనిఖీలు తిరుపతిలోని కంచి కామకోఠి పీఠం వారి సంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యా దాన ట్రస్టు ద్వారా రూ.2 కోట్ల నిధుల మంజూరుకు నిర్ణయం 6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.3.36 కోట్ల నిధులు మంజూరు ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మాణానికి కేటాయించిన స్థలం లీజు ధర రూ.20 కోట్ల నుంచి తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని నిర్ణయం

# ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

మొదటి పేజి తరువాయి



ఖమ్మం: తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ సచివాలయంలో అధికారులతో కీలక భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ.. శ్యామ్ బెనెగల్: కేసీఆం

మొదటి పేజి తరువాయి






భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. 1934 డిసెంబర్ 14న హైదరాబాద్‌లో జన్మించిన శ్యామ్ బెనెగల్ కొంకణీ మాట్లాడే చిత్రపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. కర్ణాటకకు చెందిన శ్యామ్ బెనెగల్ తండ్రి శ్రీధర్ బీ బెనెగల్ ఫొటోగ్రాఫర్ కావడంతో కెమెరా పట్ల శ్యామ్‌కు చిన్నప్పటి నుంచే ఆసక్తి ఏర్పడింది. తన 12వ ఏట తన తండ్రి బహుమతిగా ఇచ్చిన కెమెరాతో శ్యామ్ బెనెగల్ తన మొదటి చిత్రాన్ని తీశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీని స్థాపించి తన సినీ ప్రయాణానికి బాటలు వేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అంకుర్, మంథన్, మండి, నేతాజీ సుభాష్ చంద్ర బోస్: ది ఫర్‌గాటెన్ హీరో, జుబేదా, వెల్ డన్ అబ్బా వంటివి అంతర్జాతీయంగా పేరు గడించాయి. ఆయన దర్శకత్వం వహించిన అనేక చిత్రాలు జాతీయ అవార్డులను గెలుచుకున్నాయి. తన 90వ జన్మదినానికి ముందు బెనెగల్ మాట్లాడుతూ తాను మూడు, నాలుగు ప్రాజెక్టులపై చర్చలు జరుపుతున్నానని చెప్పడం విశేషం.

# ఏపీ ప్రజలకు మరో గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు మంగళవారం జరిగిన బోర్డ్ మీటింగ్‌లో తీర్మానం చేసినట్లు భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. ఈ తీర్మానంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సైతం బీపీసీఎల్ లేఖ రాసింది.




### ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఎఫెక్ట్.. ఇడుపులపాయకు జగన్

ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్ట్ కోస్ట్‌లో ఈ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా బీపీసీఎల్ వివరించింది. అలాగే ప్రీ ప్రాజెక్టు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొంది. అందులోభాగంగా ప్రాథమిక అధ్యయనం, భూమి గుర్తింపు, సేకరణ, ఫీజుబులిటీ రిపోర్టు, పర్యావరణ ప్రభావం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పనులు చేపడుతున్నామని బీపీసీఎల్ వివరణ ఇచ్చింది. ఇక ఇంజనీరింగ్ ప్యాకేజితోపాటు డిజైన్లు సైతం పరిశీలిస్తున్నామని భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకొంది. అందులోభాగంగా సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకొంటున్నాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లిన విషయం విధితమే. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టాడు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతోన్నాయి.

# ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ**



అనంతపురం జిల్లా, : ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిసికెమేరాలు బాగా దోహదపడుతాయన్నారు. పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ఈరోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం... పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా వేసి ఎలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పల్లెనిద్రలు నిర్వహించడం, తరుచూ గ్రామాలను సందర్శించి తాజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని సూచించారు. హైకోర్టు సూచనల నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. మట్కా, పేకాటల కట్టడికి కృషి చేయాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాదకబాధకాలపై ఆరా తీశారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టాలి. సమస్యలు సృష్టించే వారి పట్ల నిఘా పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

# అల్లు అర్జున్-రేవంత్ రెడ్డి వ్యవహారంపై స్పందించిన తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై

మొదటి పేజి తరువాయి

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమన్నారు. అయితే చట్టం అందరికీ సమానంగా ఉండాలన్నారు. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌పై సీఎం మాట్లాడిన తీరును తప్పుబట్టారు. ఆయన మాటల్లో ఎక్కడా తటస్థత కనిపించలేదని విమర్శించారు. తెలంగాణలో సూపర్‌స్టార్ ఎవరనే విషయంలో అల్లు అర్జున్‌తో రేవంత్ రెడ్డి పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కూడా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ప్రధాన నటుడు ఆయనేనని చురక అంటించారు. సంధ్య థియేటర్ ఘటన రాజకీయ రంగు పులుముకుందని, ఒకరిని బలిపశువును చేయడం, వేధించడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం పట్ల అన్నామలై హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ప్రతి దానిని రాజకీయం చేయాలని భావిస్తాయని విమర్శించారు. 140 కోట్ల మంది భారత ప్రజలకు ఆయన అధినేత అని, అలాంటి వ్యక్తి శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. గత ఏడాది కూడా ఆయన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.

# కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు

మొదటి పేజి తరువాయి

రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాదు, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు.

### ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు కృషి

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం ఢిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజీలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హెూదా కల్పించారు.

## కుణుతూరు గ్రామం లో 11 కేవీ 3 ఫేస్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం (కదిలించే వార్త) డిసెంబర్ 24 : ధర్మవరం మండల పరిధిలోని కుణుతూరు గ్రామంలో 11 కేవీ 3 ఫేస్ సబ్ స్టేషన్ను ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ, ఈ సబ్ స్టేషన్ ప్రారంభంతో కునుతూరు మరియు పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడడం తో పాటు, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఒరవడిని అందించే అవకాశాలు పెరిగిపోతాయి. ఈ సదుపాయం ప్రజలకు మరింత వసతులు మరియు మంచి సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బి.వేణు గోపాల్ రెడ్డి, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ మహేష్ చౌదరి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ తో ట్రైనీ కానిస్టేబుల్ మృతి విషాదకరం



వరంగల్ జిల్లా, (కదిలించే వార్త) డిసెంబర్ 24 : వరంగల్ జిల్లాలో విషాదం నెలకొంది వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేటకు చెందిన రాకేశ్ (24) హైదరాబాదులోని ఓ బెటాలియన్లో కానిస్టేబుల్గా ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో 15 రోజుల క్రితం జ్వరం రాగా నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా బ్లడ్ క్యాన్సర్ అని తేలింది. చికిత్స తీసుకుంటూ సోమవారం మృతి చెందాడు, దీంతో రాకేశ్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రక్షిత సేద్యం మంచి ఫలితాలు సాధించిన రైతును అభినందించిన జిల్లా కలెక్టర్

### పాలి హౌస్ లో హైటెక్ రోజా పువ్వులు సాగు



చిలమత్తూరు (కదిలించే వార్త) డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని కోడికొండ,చెక్ పోస్ట్ సమీపంలో పాలిహౌస్ లో హైటెక్ రోజా పువ్వులు సాగు చేస్తున్న పూల పంట రైతు అజీముల్లా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు మంగళవారం పాలీహౌస్లో హైటెక్ రోజా పువ్వుల సాగు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ పంట ద్వారా నీకు ఎలాంటి ఉపయోగం ఉన్నది అని తెలపగా, నేను నిరుపేద ముస్లిం కుటుంబంలో జన్మించడం జరిగిందని చిలమత్తూరు మండలానికి చెందిన వాడనని నాకు రెండున్నర ఎకరంలో పొలంలో వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా షెడ్ నెట్ మరియు పాలీహౌస్ నిర్మాణం చేపట్టి జిల్లా ఉద్యాన శాఖ సహాయంతో వేసి అందులో గులాబీ పువ్వులు పండిస్తూ విదేశాలకు మరియు బెంగళూరుకు మార్కెట్ ఎగుమతి చేయుచున్నాను ఒక ఎకరం లో సుమారు 30,000 మొక్కలు నాటడం జరిగింది. తాజ్ మహల్ ,జుమేలియా ,అవలోంచి, బీచ్ గోల్డ్ వంటి రకాలు సాగు చేస్తున్నారు ఒక ఎకరంలో దాదాపు 6 నుంచి 7 లక్షల పువ్వులు కోసి దాదాపు తొమ్మిది లక్షల నికర ఆదాయం తీసుకున్నారు పాలి హౌస్ పైన కురిసిన వరుసపు నీటిని కూడా వృధా చేయకుండా మంచి నాణ్యమైన శాతం గల నీటిని డ్రిప్ ద్వారా వాడుతూ మంచి నాణ్యమైన పువ్వులు దిగబడి తీస్తూ బెంగుళూరు మరియు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతున్నది ప్యాక్ హౌస్ లో గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసి కోల్డ్ రూమ్లో పెట్టి మార్కెట్కు తరలిస్తున్నారు సుమారు పదిమందికి ఉపాధి దొరుకుతూ ఉందని జిల్లా



కలెక్టర్ వివరించారు. సుమారు ఆరు రకాల కలర్ రోజా పువ్వులు ఇక్కడ పండించుచున్నానని తెలిపారు, అన్ని కాలాలలో పూలు సాగును ప్రోత్సాహించడానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అన్ని సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకుని సద్వినియోగం చేసుకుని ఉన్నానని తెలిపారు అన్ని ఖర్చులు పోను ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నానని జిల్లా కలెక్టర్ కి వివరించారు, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం అందజేయు రాయితీలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి చంద్రశేఖర్ గారు ఎపి ఎం ఐ పి పిడి సుదర్శన్ గారు ఉద్యాన అధికారి మహేష్ నాయక్ కొడికొండ ఆర్ ఎస్ కె రామకృష్ణ మైక్రో ఇరిగేషన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు

## సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



సింహాద్రిపురం (కదిలించే వార్త) డిసెంబర్ 24 : ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఐ పి ఎస్ జి ఎం-2024 ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రీడల పోటీలలో సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల విజయం చాటుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన ఐపిఎస్జిఎమ్-2024 జిల్లా సమావేశంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్, సింహాద్రిపురం విద్యార్థులు అనేక విభాగాల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానాలు సాధించారు.

1. డిస్కస్ త్రో: వై. కౌశిక్ కుమార్ రెడ్డి - ప్రథమ బహుమతి
2. వాలీబాల్ : సింహాద్రిపురం జట్టు - విజేతలు
3. 100మీ రిలే : డి. వర్ధన్, ఇ. భరత్, ఏ. స్టాలిన్, ఎం మధుసూదన్. - రెండవ బహుమతి
4. 200మీ పరుగు : డి. వర్ధన్ - రెండవ బహుమతి
5. షాట్పుట్ : సి. కార్తిక్ రెడ్డి - మూడవ బహుమతి
6. 100మీ పరుగు : డి. వర్ధన్ - మూడవ బహుమతి
7. లాంగ్ జంప్ : సి. కార్తిక్ రెడ్డి - మూడవ బహుమతి,

బహుమతులను ప్రొద్దుటూరు డిఎస్పి శ్రీ భకవస్తలం అందజేశారు. ప్రిన్సిపల్ కె. తాటాజి విద్యార్థులను అభినందించారు. శ్రీ సి. జగన్ మోహన్ రెడ్డి , ఫిజికల్ డైరెక్టర్, విద్యార్థులకు చక్కటి మార్గదర్శకత్వం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ విజయాలు మా విద్యార్థుల కృషి, ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయి.

## ప్రజా సమస్యల కోసం పోరాడుతా

### ప్రతి నాయకునికి కార్యకర్తకు తోడుగా ఉంటా

### ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి





పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 24 : ప్రజా సమస్యల కోసం ఎటువంటి సమస్య ఎదురైనా ప్రతి నాయకునికి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తానని ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు కార్యకర్తలను ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కార మార్గానికి అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, అంతేకాకుండా వైసిపి కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేపట్టి అక్రమంగా కేసులు పెట్టడం జరుగుతుందని, వీటన్నిటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి స్వస్తి పలుకుతారని, వైసిపి కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రతి కార్యకర్తను నాయకులని వైకాపా పార్టీ తోడుగా అండగా నిలుస్తుందని భరోసా కల్పిస్తూ, క్రిస్మస్ పండగ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరూ జగనన్న కలవ వచ్చునని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి పదవి కి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి - బీ ఎస్పీ డిమాండ్





హనుమకొండ కదిలించే వార్త డిసెంబర్ 24 : బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహెన్జీ మాయావతి ఆదేశాల మేరకు వరంగల్, హనుమకొండ ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కేంద్ర మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని నిరసన ర్యాలీ చేసి రాష్ట్రపతికి కలెక్టర్ ద్వారా మెమోరాండం పంపించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పైన చేసిన అవమానకర, అనుచిత వాక్యాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఒకరోజు శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహన్ కుమారి మాయావతి ఆదేశాల మేరకు దైవ సమానుడైన అంబేద్కర్ ని తక్కువ చేస్తూ, అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తన మాటలను వెనక్కి తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమోరాండం పంపిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి అంబేద్కర్ ని అవమాన పరిచిన కేంద్రమంత్రి అమిత్ షా కు ఏమాత్రం కూడా కుర్చీ లో కూర్చునే హక్కు లేదు కావునా కేంద్రమంత్రి పదవి నుండి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ బొల్లంపల్లి సారయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బస్కే నాగరాజు, పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు కాకి శరత్ చంద్ర, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చింత సామ్యూల్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రి సాగర్, పసుల బిక్షపతి, వస్కుల ప్రవీణ్, శ్రీకాంత్, శ్యాం, కోకిల కిరణ్, రజిని కుమార్, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణం కొరకు 2 లక్షల రూపాయలు విరాళం అందించిన కోర్తి కోట మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్ వలి



తనకల్లు (కదిలించే వార్త) డిసెంబర్ 24 :కదిరి నియోజకవ గార్గ0 తనకల్లు మండల పరిధిలోని కొండ వెనక పల్లి గ్రామంలో ముతవల్లి,ఇమామ్ మోజోన్ల,సమావేశం లో కొర్తికోట టీ డి పి మాజీ సర్పంచ్ ఎస్ . కే . మస్తాన్ వలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మరియు కొండవెనుక పల్లి గ్రామంలో మసీదు నిర్మాణము, డెవలప్మెంట్ కొరకు కొర్తికోట టీ డి పి మాజీ సర్పంచ్ ఎస్ కే మస్తాన్ వలి . 2,00000 రూపాయలు విరాళముగా అందజేశారు ఈ కార్యక్రమంలో లో తనకల్లు మండలముస్లిం మత పెద్దలు అందరూ పాల్గొన్నారు..

## కంటైనర్ బోల్తా ఇద్దరికి గాయాలు



తనకల్లు (కదిలించే వార్త) డిసెంబర్ 24 :తనకల్లు మండలం పరిధిలోని మంగళవారం సాయంత్రం కంటైనర్ బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికీ గాయాలైనాయి. స్థానికుల వివరాల ప్రకారం మండలం పరిధిలోని చీకటిమాని పల్లి సమీపాన ఈదలవంక వద్ద ప్రమాదం జరిగింది. మదనపల్లి వైపు వెళ్తున్న కంటైనర్ బైక్ ను తప్పించిపోయి పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ సంఘటనలో కంటినర్ డ్రైవర్ కు, ద్విచక్ర వాహనదారుడికి గాయాలు అయ్యాయి. వీరిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు.

## ప్రాచీనమైన శ్రీ గరుడ తీర్థ ఆంజనేయస్వామి ఆలయంను సందర్శించిన

### బిజెపి మాజీ శాసనసభ సభ్యులు ఎంఎస్ పార్థసారథి





కదిరి రూరల్.. (కదిలించే వార్త) డిసెంబర్ 24 :పురాతన కాలం నుంచి శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన 16 తీర్థాలలో గరుడతీర్థం కూడా ఒకటి, గజ్జల రెడ్డిపల్లి సమీపాన ఈ తీర్థం ఉన్నది. కేవలం 6 తీర్థాలు మాత్రమే మిగిలాయి .వాటిలో గరుడతీర్థం కూడా ఒకటి చాలా కాలంగా ఈ తీర్థాన్ని నిర్లక్ష్యం చేసిన కారణంగా ఇక్కడ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది ఈ పరిస్థితి నుంచి గరుడతీర్థ ప్రతిష్టను కాపాడాలని గ్రామ ప్రజలు ఖాద్రీ రక్షక్ దళ్ వారు ఎన్నోసార్లు గతంలో ఆలయ అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకపోయే అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నైనా ఆలయ అభివృద్ధికి చొరవ చూపాలని గ్రామ ప్రజలు అర్చకులు భక్తాదులు విన్నవించుకోగా మంగళవారం కదిరి మాజీ శాసనసభ సభ్యులు ఎంఎస్ పార్థసారథి సందర్శించడం జరిగినది.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల (కదిలించే వార్త) డిసెంబర్ 24 :పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాలు, మతాలు వేరైనప్పటికీ మనమందరం ఒకటే అనే భావనతో కలిసి జీవిస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో భారతదేశంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు. భారతదేశంలో అన్ని మతాలు,కులాలు సమానమని ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శం అని నియోజకవర్గంలోని క్రిస్టియన్లు లకు ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలి, మంచి మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.

## మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం

### రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత




విజయవాడ(కదిలించే వార్త) డిసెంబర్ 24 : చెట్లు పెంచుతూ, సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా..? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్ ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. గత వేసవిలో నమోదైన ఉష్ణోగ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్లతోనే పచ్చని జీవితాలు సాధ్యమవుతాయన్నారు. పురుగుల మందులు, ఎరువుల స్థానంలో సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమవరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు. నగర వాసులు ఫ్లవర్ షోను సందర్శించి మొక్కలు, సేంద్రీయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అంతకుముందు ఫ్లవర్ షో సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తన వంతు కృషిని సల్పడమే నా లక్ష్యం.

### - ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.




ధర్మవరం (కదిలించే వార్త) డిసెంబర్ 24 : ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యంగా ఉండేందుకు తన వంతు కృషి చేయడమే లక్ష్యము అని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పోతుకుంట రోడ్డు లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో దయాలసిస్ సెంటర్ ను వారు ప్రారంభించారు. అనంతరం దయాలసిస్కు సంబంధించినటువంటి గదులను, పరికరాలను వారు అక్కడి వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తొలుత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని, వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దయాలసిస్ గదులను మంత్రితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్, టిడిపి నాయకులు కమతం కాటమయ్య పరిసే సుధాకర్లతో కూడా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో దయాలసిస్ సెంటర్లను 50 కి పైగా ఉన్నాయని, ప్రజలందరికీ అనారోగ్య సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజల వద్ద గల అనారోగ్య విషయాలను తెలుసుకొని, సంబంధిత వైద్యులకు తెలిపి చక్కటి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న వారందరికీ కూడా పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయతతో పలికి, వైద్య సేవలు అందించాలన్నారు. ఎక్కడ కూడా ఎటువంటి ఫిర్యాదులు అందరాదని వారు సూచించారు. గతంలో దయాలసిస్ రోగులు చాలా దూరం వెళ్లే వారిని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా, ధర్మారంలోనే దయాలసిస్ ఉండే విధంగా చేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలియజేశారు. వైద్యులందరూ సేవాభావంతో కూడిన విధులను నిర్వర్తించినప్పుడే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాలసిస్ స్టేట్ మోడల్ ఆఫీసర్ నిర్మల గ్లోరీ, సత్య సాయి జిల్లా డీఎంహెచ్వో పైరోజు బేగం, డిసిఐహెచ్ఎస్ తిపేంద్ర నాయక్, అనంతపురం డి సి హెచ్ ఎస్ పాల్ రవి కుమార్, ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి,స్థానిక ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, డాక్టర్ వివేక్, ఏవో ఉదయ్ కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, స్థానిక బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, జింకా చంద్రశేఖర్, షాకే ఓబులేష్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జననం శాంతికి సంకేతం

### వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి

### ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంత



అనంతపురం, (కదిలించే వార్త) డిసెంబర్ 24 : క్రీస్తు జననం శాంతికి సంకేతమని.. తన జీవితం, మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం.. ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని పేర్కొన్నారు.

## పోతులయ్య మృతి పట్ల అనంత సంతాపం





అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 24 : వైసీపీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ సాకే పోతులయ్య మృతి పట్ల వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లు సంతాపం వ్యక్తం చేశారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన మాజీ కార్పొరేటర్ పోతులయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నవోదయ కాలనీలో ఉంచిన పోతులయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. అధైర్య పడొద్దని,పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఒక మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

# ఆంధ్ర జట్టు143 ఆలౌట్

ఆంధ్ర బ్యాట్స్‌మెన్ వరుణ్ సాత్విక్ అర్థ సెంచరీ

మహారాష్ట్రకు భారీ ఆధిక్యం

రెండో ఇన్నింగ్స్‌లో మహారాష్ట్ర 174/3

అండర్ 19 కూచ్ బెహార్ ట్రోఫీ



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** మహారాష్ట్ర బౌలర్ల ధాటికి ఆంధ్ర జట్టు 143 పరుగులకు కుప్పకూలింది. మహారాష్ట్ర బౌలర్ శుభం కాదమ్ అద్భుతమైన బౌలింగ్‌తో ఆంధ్రను తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోర్‌కే కట్టడి చేశారు. దీని ఫలితంగా మహారాష్ట్రకు భారీ ఆధిక్యం లభించింది. మహారాష్ట్ర జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. అనంతపురం జిల్లా కేంద్రంలోని అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో అండర్ 19 కూచ్ బెహార్ ట్రోఫీలో భాగంగా ఆంధ్ర, మహారాష్ట్ర జట్ల మధ్య మూడు రోజుల టెస్టు మ్యాచ్ లో భాగంగా మంగళవారం ఓవర్‌నైట్ స్కోర్ 69/3తో ప్రారంభించిన అండర్ 19 ఆంధ్ర జట్టు 63.5 ఓవర్లలో 143 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మహారాష్ట్ర లెగ్ స్పిన్నర్ శుభం కాదమ్ తన స్పిన్ ఇంద్రజాలంతో ఆంధ్రను కట్టడి చేశాడు. శుభం కాదమ్ 6/39 వికెట్లు తీసుకున్నాడు. ఆంధ్ర బ్యాట్స్‌మెన్లలో వరుణ్ సాత్విక్ 50 (అర్ధసెంచరీ), లోహిత్ లక్ష్మి నారాయణ 28 పరుగులతో ఆకట్టుకున్నాడు. మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌట్ అయిన విషయం విధితమే. దీంతో మహారాష్ట్రకు 277 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన మహారాష్ట్ర జట్టు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. జట్టులో సుహ్రూత్ సావంత్ 56 (నాటౌట్) అర్ధసెంచరీ సాధించాడు. నీరజ్ జోషీ 38, కిరణ్ చోర్మాలే 22 పరుగులు చేశారు. ఆంధ్ర బౌలర్లలో యువన్ 2/32, రాజేష్ ఒక వికెట్ తీసుకున్నారు. బుధవారం చివరి రోజు ఆట ఉంది.



## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలో గంజాయి కోసం పోలీసుల సోదాలు





అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తుల ఇళ్లు, పరిసరాలు దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు గంజాయి జోలికెళితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసిన ఆయా పోలీసులు

## గడచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన కార్యక్రమాలు, దాడులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిన్నటి నుండీ వరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎం.వి. కేసులు నమోదు చేయడంతో పాటు మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 644 కేసులు నమోదు చేశారు. రూ. 1,67,230/- లు ఫైన్స్ వేశారు బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 58 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 15 కేసులు నమోదు చేశారు అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు మట్కాకు సంబంధించి ముగ్గుర్ని అరెస్టు చేసి రూ. 14,200/- నగదు స్వాధీనం చేసుకున్నారు.ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న అపరిచితులు 109 మందిని తనిఖీలు చేశారు.

## జానపద కళాకారుడు తాళ్ళ రమేష్ కు రవీంద్రభారతిలో నగదు పురస్కార సత్కారం



పరకాల/నడికూడ **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, యువ కళా వాహిని, సారిపల్లి కొండలరావు సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో, హన్మకొండ జిల్లా నడికుడ గ్రామ నివాసి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ ను రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం నగదు పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సన్మాన కార్యక్రమంలో సభా అధ్యక్షుడు సాంస్కృతిక బందు సారిపల్లి కొండలరావు, ముఖ్యఅతిధులు సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు డా.కె.వి. రమణాచారి, గౌరవ అతిధులు సంగీత నాటక అకాడమీచైర్మన్ డాక్టర్. అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల, దైవజ్ఞ శర్మ హాజరై తాళ్ళ రమేష్ ని నగదు పురస్కారంతో సన్మానించడం జరిగినది. ఇట్టి సన్మానం పొందిన రమేష్ మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో జానపద కళాకారులకు ఎలావేళలా అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ అదే విధంగా సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కళాకారులను ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు వంగా శ్రీనివాస్ గౌడ్ కి. ప్రధానకార్యదర్శి సుంచు లింగయ్య, యువ కళా వాహిని లంక లక్ష్మీనారాయణ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు విజయ శ్రీ , ప్రధాన కార్యదర్శి కవిత లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగించండి

పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** సమస్యాత్మక గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. మంగళవారం ఆయన పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ లో వార్షిక తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, పోలీసుస్టేషన్, పరిసరాలను పరిశీలించారు. కీలక కేసుల పురోగతి, సి.డి ఫైళ్లను సమీక్షించారు. స్టేషన్ సిబ్బంది మాట్లాడారు. వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే ఉండకూడదు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలి. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతలపై ప్రజల్లో అవగాహన చేయాలి. గంజాయిపై ప్రత్యేక నిఘా వేయాలి. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయండి. అక్రమ మద్యం, నాటు సారా అక్రమాల కట్టడి కోసం ప్రత్యేక నిఘా వేయాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , ఎస్సై నాగేంద్ర ప్రసాద్, తదితరులు వెళ్లారు.

# జిల్లాలో గంజాయి కట్టడికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం

జిల్లా ఎస్పీ పి.జగదీష్

గంజాయి రహిత జిల్లాగా

చేయాలన్నదే ప్రదాన సంకల్పం

గంజాయి మూలాలు లేకుండా నిఘా పెట్టి చర్యలు

తీసుకునేందుకు రంగంలోకి ప్రత్యేక బృందాలు

నిర్మానుష్య ప్రాంతాలలో సైతం

జల్లెడ పట్టేందుకు డ్రోన్లు ఎగురవేత

ఇతర రాష్ట్రాల నుండీ వచ్చే రైళ్లలో

డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల

తనిఖీలు.పార్శిల్ కార్యాలయాలలో చెకింగులు

స్పెషల్ డ్రైవ్ ల ద్వారా పాత నేరస్తుల ఇళ్లు,

దుకాణాలలో విస్తృత సోదాలు

తాడిపత్రి డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ

రికార్డుల సమీక్ష అనంతరం

మీడియాతో మాట్లాడిన జిల్లా ఎస్పీ

గంజాయి కట్టడి కోసం ప్రత్యేక

పోలీసు బృందాలు ఏర్పాటు



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** గంజాయి మూలాలను కనిపెట్టేందుకు సి.ఐ, ఎస్సైల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ బృందాలు జిల్లాలో గంజాయి వినియోగం క్రయ విక్రయాలు, అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలీసు జాగిలాల సహాయంతో రైల్వే స్టేషను, ఆర్.టి.సి కాంప్లెక్స్, పార్సిల్ సర్వీసు, ట్రాన్స్ పోర్టు కార్యాలయాలు, కార్గో సర్వీసులు, గొడౌన్లు, లాడ్జిలలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. గంజాయి క్రయ విక్రయాలు జరిగేందుకు అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాలలో క్షుణ్ణంగా సోదాలు చేస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టి, ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, స్టేజి క్యారియర్, ఇతర వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వాహన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారు.

### గంజాయి- అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు :

మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాల గురించి క్షేత్ర స్థాయిలో జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది వారి పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు, విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు వినియోగంతో కలిగే అనర్థాలపై ముఖ్యంగా యువతలో అవగాహన కల్పిస్తున్నారు.

### గంజాయి సేవిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆయా కళాశాలల యాజమాన్యాలకు కౌన్సెలింగ్

జిల్లాలో గంజాయి సేవిస్తున్న కళాశాలల విద్యార్థులను గుర్తించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఆయా కళాశాలల యాజమాన్యాలకు కౌన్సెలింగ్ నిర్వహించాం. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండటం వల్ల మొదటి తప్పుగా పరిగణించి సత్ప్రవర్తనతో మెలిగేందుకు అవకాశమిచ్చాం. ఇటు తల్లిదండ్రులు అటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై నిఘా వేసి చెడుదారి పట్టకుండా చూడాలని కోరారు. మళ్లీ మళ్లీ అదే తప్పు చేస్తే విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

### టెక్నాలజీ సాయంతో గంజాయి కట్టడికి రంగంలోకి డ్రోన్‌లు

అనంతపురం నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా నిర్మాణష్యమైన పట్టణ శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలో గంజాయి వినియోగం, రవాణా నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలలోని ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ పరీవాహక ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. గంజాయి వినియోగం, సేవించడం, క్రయవిక్రయాలు, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ... మాదక ద్రవ్యాలకు బానిసై అమూల్యమైన. జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ కోరారు.

### తాడిపత్రిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ు జిల్లా ఎస్పి

తాడిపత్రి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పి శ్రీ పి జగదీష్ గారు సూచించారు. అల్లర్లు, గొడవలకు తావుండరాదన్నారు. పోలీస్ మూవెంట్స్ బాగా పెంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ ప్రతీ రోజు నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచాలన్నారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై పక్కాగా చర్యలుండాలన్నారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. గంజాయి,



తదితర మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన చేయాలన్నారు. చోరీలకు అడ్డుకట్ట వేస్తూనే ఇదివరకే జరిగిన నేరాలలో రికవరీలు పెంచాలన్నారు. శివారు కాలనీలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం పోలీసు క్వార్టర్స్ ను సందర్శించి పరిశీలించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన వార్షిక తనిఖీలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సబ్ డివిజన్ సి.ఐ లు శివగంగాధర్ రెడ్డి, రామసుబ్బయ్య, ఈరన్నలు ఉన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టం గురించి అవగాహన కల్పించాలి

: శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)

అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** వినియోగదారుల రక్షణ చట్టం గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం- 2024ను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమం కోసం, వారికి అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులు గుర్తు చేయడం కోసం ఈ జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా మోసపోయిన వినియోగదారులకు సాధ్యమైనంత సత్వర న్యాయాన్ని అందించడానికి వీలవుతుందన్నారు. ఈ చట్టం వస్తువులు సేవలు/ తయారీదారులు, పంపిణీ దారులు మరి అమ్మకం దారులను వారు తయారు చేసిన లేదా అమ్మిన వస్తువుల నాణ్యత మరియు రక్షణకు సంబంధించి బాధ్యులను చేస్తుందన్నారు. వినియోగదారులు ఎక్కడ వస్తువులు కొన్నప్పటికీ తమ నివాసం ఉంటున్న ప్రాంతంలోనే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి వినియోగదారుడు వినియోగదారుల రక్షణ చట్టం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఒకవేళ వస్తు సేవలు కొనుగోలు విషయంలో మోసపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలన్నారు. వినియోగదారునికి సత్వర న్యాయం సులభమైన విధానంలో అందించే విధంగా వినియోగదారు కమిషన్లను బలోపేతం చేయబడ్డాయని, బాధిత వినియోగదారులు మరింత ఉత్సాహంగా ఈ న్యాయవ్యవస్థను ఆశ్రయించి లబ్ధి పొందగలరని ఆశిస్తున్నామన్నారు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం" అనే అంశంపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలలో వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగింది. పాఠశాల స్థాయిలో తెలుగులో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి కింద 3 వేల రూపాయలను జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గీతారెడ్డికి, రెండవ బహుమతి కింద 2 వేల రూపాయలను బెలుగుప్ప జడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి చదువుతున్న ఈశ్వరికి, మూడో బహుమతి కింద 1500 రూపాయలను వెంకటంపల్లి జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి చదువుతున్న అభిలాష్ కు అందజేయడం జరిగింది. అలాగే ఇంగ్లీషులో జరిగిన పోటీలకు సంబంధించి మొదటి బహుమతి కింద 3 వేల రూపాయలను పెద్దపోలమడ జడ్పిహెచ్ఎస్ లో పదవ తరగతి చదువుతున్న ఏ.లావణ్యకు అందించగా, లావణ్య రాష్ట్రస్థాయిలో కూడా మూడవ బహుమతి సాధించింది. పెద్దవడుగూరు కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న సలోమి రెండవ బహుమతిని, పుట్లూరు ఏపీఎంఎస్ లో 9వ తరగతి చదువుతున్న తనూజాకి మూడో బహుమతి అందించారు. ఉర్దూలో మొదటి బహుమతిని అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్ లో 10వ తరగతి చదువుతున్న అషు జాబిన్ కి, కనేకల్ జడ్పీహెచ్ఎస్యు కి చెందిన పదవ తరగతి విద్యార్థి తస్లీమ్ కి రెండవ బహుమతి, అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్ లో 10వ తరగతి చదువుతున్న రూబీనాకి మూడో బహుమతి అందజేశారు. వక్తృత్వ పోటీలలో భాగంగా తెలుగులో నిర్వహించిన పోటీలకు మొదటి బహుమతిని పెద్ద పోలమడ జడ్పీహెచ్ఎస్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.జగదీష్ కి, రెండవ బహుమతి హనకనహాళ్ జడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి విద్యార్థి పి.గణేష్ రెడ్డికి, మూడో బహుమతి గార్లదిన్నె ఏపీఎంఎస్ లో 9వ తరగతి విద్యార్థి ఐశ్వర్యకి అందించారు. ఇంగ్లీషులో జరిగిన పోటీలలో మొదటి బహుమతి గుంతకల్లు రైల్వే స్కూల్లో పదవ తరగతి విద్యార్థి దేవానందినికి, రెండవ బహుమతి గార్లదిన్నె కేజీబీవీలో పదవ తరగతి విద్యార్థి ఎం.కావ్యకి, మూడో బహుమతి కనేకల్ ఏపీఎంఎస్ లో పదవ తరగతి విద్యార్థి యు.వీణాకి అందించారు. ఉర్దూలో జరిగిన పోటీలలో మొదటి బహుమతిని తాడిపత్రి కేజీబీవీ కి చెందిన 10వ తరగతి విద్యార్థి ఉల్మునిస్సాకి, రెండవ బహుమతి అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్ లో 10వ తరగతి విద్యార్థి తహసీన్ కి, మూడో బహుమతి జెడ్ కనేకల్ జెడ్పిహెచ్ఎస్యు లో పదవ తరగతి విద్యార్థి ముజాకిరాకి అందజేయడం జరిగింది. అలాగే జూనియర్ కళాశాలలో కూడా వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో నిర్వహించి 18 మంది విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్ శ్రీలత, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రీజనల్ మెంబర్ నబీ రసూల్, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, సివిల్ సప్లై డిఎం కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ వెంకటరామిరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ అధికారి శ్రీలక్ష్మి, డిసిఐసి ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మెంబర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలి

: శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమానికి (క్లైమేట్ రెసిలైంట్ అగ్రికల్చర్ ప్రోగ్రాము ) పూర్తి సహకారం అందించాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమం (క్లైమేట్ రెసిలైంట్ అగ్రికల్చర్ ప్రోగ్రాము )పై ప్రాజెక్టు డిస్టిక్ సమన్వయ కమిటీ సమావేశాన్ని వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) నిర్వహించారు. యాక్షన్ ఫైటర్నా ఎకాలజీ సెంటర్ సంస్థ అనంతపురము జిల్లాలో ఎంపిక చేసిన 10 గ్రామాలలో వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమం అమలు చేయాలని ప్రతిపాదించడం జరిగగా, జిల్లాలో ఉన్న వివిధ ప్రభుత్వశాఖలు సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని పోవాలని ఏ.ఎఫ్.ఎకాలజీ సంస్థ భావించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రతిపాదనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమం అమలు కోసం ఆయా శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమే జిల్లాస్థాయిలో కన్వెన్షన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరగగా, గ్రామస్థాయిలో ఆయా శాఖల అధికారులు 8 మందితో గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేసి చేసేలా చూడాలన్నారు. యాక్షన్ ఫైటర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాఎం వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ వాతావరణానుకూల వ్యవసాయ కార్యక్రమం వాటి విధివిధానాల కార్యక్రమాల గురించి తెలియజేశారు. వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయం చేసుకొని ఉమ్మడిగా చేపట్టి ఈ 10 గ్రామాలు నమూనా గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీలక్ష్మి, నాబార్డ్ డిడిఎం అనురాధ, గ్రౌండ్ వాటర్ డి డి తిప్పేస్వామి, కళ్యాణదుర్గం కెవికే కోఆర్డినేటర్ చెన్నరాయుడు, యాక్షన్ ఫైటర్నా ఎకాలజీ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ స్టేట్ లీడ్ భక్తర్ వలి సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక విభాగాలలో మేజర్ సర్క్యూట్స్ అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** ప్రాధాన్యత గల పర్యాటక విభాగాలలో అభివృద్ధి కోసం ఎక్కువగా టూరిజం సర్క్యూట్లు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం సత్య సాయి ఏకొ-పార్కు, అమగొండపాల్యం అభయారణ్యం, బుక్కపట్నం రేంజి ను సందర్శించటం జరిగింది. చంద్రాయన గుంట ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పర్యాటక స్థలాన్ని, హిల్ యు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు, చంద్రయన్ కుంట పరిశీలించారు, అనంతరం జిల్లా కలెక్టర్ సుమారు 1/2 కిలోమీటర్ కొండను ఎక్కి హిల్వ్యూ ను పరిశీలించారు కొండ శిఖరం నుంచి పుట్టపర్తి పర్యటక కేంద్రాన్ని, కియా పరిశ్రమను చూడవచ్చునని అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు త్వరలో దీన్ని పర్యటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు, నివేదికలు సిద్ధం చేయాలని ఫారెస్ట్ అధికారులు ఆదేశించారు జిల్లా నందలి ప్రముఖ దర్శనీయ స్థలాలను సందర్శించేలా రూట్ మ్యాప్ ప్రణాళికలు అమలు చేయడం. బలమైన రవాణా మరియు నెట్వర్క్ లను నిర్మించడం ద్వారా సందర్శకుల సంఖ్యను పెంచడం. 2047 నాటికి.. సమర్థవంతమైన సాంకేతికత ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ కనెక్టివిటీల ద్వారా అన్ని పర్యాటక ప్రాంతాలను కలపడం. ప్రాంతాలను ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి పరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఉద్యానవన మొక్కలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అతిథి గృహాన్ని నిర్మాణం పనులను పరిశీలించారు. త్వరలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారుల సమక్షంలో సమీక్ష సమావేశం లో పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో.యామిని సరస్వతి , ఎఫ్ ఆర్ ఓ , బుక్కపట్నం మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రెవెన్యూ సదస్సుల కార్యక్రమం



కళ్యాణదుర్గం **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** కళ్యాణదుర్గం జి వసంత బాబు డివిజన్ పరిధిలోని కంబదూర్ మండలం, గూళ్యం గ్రామం నందు ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నకు హాజరుకావడం జరిగింది. రెవెన్యూ డివిజనల్ అధికారి, కళ్యాణదుర్గం వారు మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంను ప్రజలకు వివరించారు, కార్యక్రమం లో భాగంగా ప్రజలందరూ తమ సమస్యలను తెలియజేస్తూ, వాటి పరిష్కారం దిశగా కార్యక్రమం ను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేసారు. కార్యక్రమం లో భాగంగా ప్రజల నుండి భూ మరియు ఇతర సమస్యల పై అర్జీలను స్వీకరించడం జరిగినది. ప్రజల నుండి వచ్చిన అర్జీ లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమం నందు కంబదూర్ మండలం డిప్యూటీ తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, గూళ్యం గ్రామ సచివాలయం అధికారులు, మరియు గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, పాల్గొనడం జరిగినది.

## రక్షిత సేద్యం మంచి ఫలితాలు
## సాధించిన రైతును అభినందించిన జిల్లా కలెక్టర్

పాలి హౌస్ లో హైటెక్ రోజా పువ్వులు సాగు



కోడికొండ, **(కదిలించే వార్త) డిసెంబర్ 24 :** పాలిహౌస్ లో హైటెక్ రోజా పువ్వులు సాగు చేస్తున్న పూల పంట రైతు అజీముల్లా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు మంగళవారం కోడికొండ చెక్ పోస్ట్ సమీపంలపాలీహౌస్లో హైటెక్ రోజా పువ్వుల సాగు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ పంట ద్వారా నీకు ఎలాంటి ఉపయోగం ఉన్నది అని తెలపగా, నేను నిరుపేద ముస్లిం కుటుంబంలో జన్మించడం జరిగిందని చిలమత్తూరు మండలానికి చెందిన వాడనని నాకు రెండున్నర ఎకరంలో పొలంలో వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా షెడ్ నెట్ మరియు పాలీహౌస్ నిర్మాణం చేపట్టి జిల్లా ఉద్యాన శాఖ సహాయంతో వేసి అందులో గులాబీ పువ్వులు పండిస్తూ విదేశాలకు మరియు బెంగళూరుకు మార్కెట్ ఎగుమతి చేయుచున్నాను ఒక ఎకరం లో సుమారు 30,000 మొక్కలు నాటడం జరిగింది. తాజ్ మహల్ ,జుమేలియా ,అవలోంచి, బీచ్ గోల్డ్ వంటి రకాలు సాగు చేస్తున్నారు ఒక ఎకరంలో దాదాపు 6 నుంచి 7 లక్షల పువ్వులు కోసి దాదాపు తొమ్మిది లక్షల నికర ఆదాయం తీసుకున్నారు పాలి హౌస్ పైన కురిసిన వరుసపు నీటిని కూడా వృధా చేయకుండా మంచి నాణ్యమైన శాతం గల నీటిని డ్రిప్ ద్వారా వాడుతూ మంచి నాణ్యమైన పువ్వులు దిగబడి తీస్తూ బెంగుళూరు మరియు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతున్నది ప్యాక్ హౌస్ లో గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసి కోల్డ్ రూమ్లో పెట్టి మార్కెట్కు తరలిస్తున్నారు సుమారు పదిమందికి ఉపాధి దొరుకుతూ ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. సుమారు ఆరు రకాల కలర్ రోజా పువ్వులు ఇక్కడ పండించుచున్నానని తెలిపారు, అన్ని కాలాలలో పూలు సాగును ప్రోత్సాహించడానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అన్ని సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకుని సద్వినియోగం చేసుకుని ఉన్నానని తెలిపారు అన్ని ఖర్చులు పోను ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నానని జిల్లా కలెక్టర్ కి వివరించారు, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం అందజేయు రాయితీలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి చంద్రశేఖర్ ఎపి ఎం ఐ పి పిడి సుదర్శన్ ఉద్యాన అధికారి మహేష్ నాయక్ కొడికొండ ఆర్ ఎస్ కె రామకృష్ణ మైక్రో ఇరిగేషన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు సుబేదారి సిఐ కౌన్సిలింగ్



హన్మకొండ**(కదిలించే వార్త) డిసెంబర్ 24:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. రోజువారి పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదు అందుతే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సుబేదారి సిఐ రౌడీషీటర్లను హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సుబేదారి పరిధిలోని రౌడీషీటర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించవద్దని హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని రౌడీషీటర్లను హెచ్చరించారు.

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు
## తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల**(కదిలించే వార్త) డిసెంబర్ 24:** శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలియజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం శాంతికి సంకేతమని,తన జీవితం,మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం అని ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని ఎమ్మెల్యే తెలియజేశారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

జేబీపీ జిల్లా రామావత్ చందు నాయక్



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని క్లాక్ టవర్ దగ్గర నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేబీపీ జిల్లా రామావత్ చందు నాయక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును పార్లమెంట్‌లో అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన అధికారంలో ఉండి రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అని తలచడం ఫ్యాషన్ అయిపోయింది. దాని బదులు దేవుని పేరు తలిస్తే ఏడు జన్మలకు స్వర్గ ప్రాప్తి కలుగుతుందని వాఖ్యలు చేయడం అమిత్ షా అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిలువెత్తు నిదర్శనం అని బాధ్యతావుతమైన దేశ అత్యున్నత హోంమంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశం యావత్తు దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి ఇంట్లోనే ఉంటూ దేవుని పూజలు భజనలు చేస్తూ స్వర్గ ప్రాప్తి పొందాలని స్వర్గానికి వెళ్లాలని సూచించారు. ఇలాంటి బాధ్యత లేని వ్యక్తులు దేశాన్ని పాలించడానికి అనర్హులని తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ వెంటనే అమిత్ షాను తన పదవి నుంచి పార్టీ నుంచి తొలగించాల హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ అధికార, విపక్షాల మనువాద పార్టీలు అంబేద్కర్‌ని గానీ ఆయన పేరును గానీ వాడుకొని తమ రాజకీయ ప్రయోజనాలకు పొందే ప్రయత్నాలు చేస్తుంటే జై భీమ్ రావ్ భారత్ పార్టీ చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేబీపీ గుంతకల్ నియోజకవర్గం గిరిజన యువ నాయకుడు సభావత్ గోవిందు నాయక్, జిల్లా అధ్యక్షులు వైవీర నాగరాజు, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ వెంకటేశులు, నరేష్, కొడవండ్ల తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో.. కరెంట్ బిల్ పట్టుకుంటే షాక్

- ఆరు నెలల్లో రూ.75వేల కోట్లు రుపాయలు అప్పులు
- కార్పోరేట్ వ్యక్తుల జేబులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర
- 27న 'వైయస్సార్‌సీపీ పోరుబాట'కు తరలిరండి
- వైసీపీ జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్ పట్టుకుంటే షాక్ తగిలి విదంగా ఉందని వైసీపీ అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కరెంటు బిల్లుల పేరుతో ప్రజలపై పెద్ద ఎత్తున భారం మోపడాన్ని నిరసిస్తూ.. ఈనెల 27న 'వైయస్సార్‌సీపీ పోరుబాట' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉదయం 10గంటలకు స్థానిక పాతవూరు నందు బ్రహ్మంగారి దేవాలయం నుండి పవర్ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ అందుబాటులో ఉన్న అధికారులకు వినతిపత్రం అందించే కార్యక్రమం చేపట్టడం జరిగుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజలకు మద్దతివ్వాలని తెలియజేశారు. మంగళవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ దినంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెటాలి అని నిర్ణయం తీసుకున్నప్పుడు.ఉచిత విద్యుత్ పథకం అమల్కైతే.. కరెంటు తీగలపై బట్టలు ఆరవేసుకోవాలా.. అని ఎద్దేవా చేసినటువంటి వ్యక్తి చంద్రాబు అన్నారు. మా నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోన సమయంలో ప్రపంచమే తల్లకిందలవుతున్నా.. కూడా రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలి.. ప్రజలు ఇంబ్బంది పడకుండా ఎటువంటి పరిస్థితుల్లో కూడా పన్నుల రూపంలో ప్రజలపై రుద్దకూడదు అనేటువంటి ఉద్దేశ్యంతో నాణ్యమైన విద్యుత్‌ను పరఫరా చేశారన్నారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకై 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసినటువంటి వ్యక్తి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. దళిత వాడల్లో అత్యంత దయనీయంగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని, చీటికీ మాటికి విద్యుత్ అధికారులు కరెంట్ కట్ చేస్తున్న నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందన్నారు. ఒకప్పుడు పొరపాటున కరెంట్ తీగలను పట్టుకుంటే షాక్ కొట్టేది అయితే.. ఈ కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్ పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. దీంతో రాష్ట్రంలో ప్రజలంతా అయోమయంలో తల్లకిందలయ్యే పరిస్తితి మనం చూస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు ఇదే చంద్రబాబు ఊరూరా తిగిగారు.. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తాం.. కరెంట్ బిల్లులను పెంచబోమని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత గడిచిన ఆరు నెలల్లోనే రూ.15వేల కోట్ల రుపాయలు ప్రజలపై భారాన్ని మోపారన్నారు. అలాగే రాష్ట్ర రహదారులలో కూడా టోల్ చార్జీలు, భూ రిజిష్ట్రేసన్ ఫీజులు కూడా పెంచేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఒకపక్క వేలాధి కోట్ల రుపాయలు పన్నుల రూపంలో ప్రజలపై పిండుతూ.. మరోపక్క కేవలం ఈ ఆరు నెలల్లో రూ.75వేల కోట్లు రుపాయలు అప్పుల రూపంలో తీసుకువచ్చారని, మరీ.. వేలాధి కోట్లు అప్పుల రూపం.. వేలాధి కోట్లు పన్నుల రూపం ఉన్నప్పటికీ కూడా చెప్పినటువంటి సూపర్ సిక్స్ పథకాలు హామీలు లేవు.. సంక్షేమ పథకాలు లేవు.. అభివీద్ధి లేదు.. కేవలం కొంతమంది కార్పోరేట్ వ్యక్తుల జేబులు నింపేందుకు ఈ ధనమంతా ఉపయోగపడుతుందన్నారు. గతంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రజల యొక్క జీవన పరిణామాలను పెంపొందించేందుకు అడుగులు ముందుకు వేసి సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లీనిక్‌లు భారతదేశ రాజకీయ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఉపయోగపడేటువంటి చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిది అయితే.. ఈ రోజు అదే ప్రజల యొక్క జీవన విధానాన్ని ఇబ్బందులకు గురి చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన విధానాలు ఉన్నాయన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఆవిర్భావం నుండి కూడా.. ప్రభుత్వంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల పక్షాన నిలబడేటువంటి వ్యక్తి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ప్రజలకు అండగా నిలిచిన సందర్భాలు మనం చూశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రమోహన్, రామ్మోహన్‌గౌడ్, బెస్త వెంకటేశులు, తాడిమూరు నరేంద్ర, హేమకిరణ్, అంకె తేజ, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు లబ్బే రాఘవ, మైనార్టీ సెల్ విభాగం హిదయతుల్లా, రమేష్, చంద్రాయుడు, భాస్కర్, బోయ రవి, వెంకి, నాని, రూపు, వినీత్, వంశీ, మోమన్, గణేష్, మారుతి, శ్రీశ్కెలం రాఘవ, బాలాజీ, నరసింమారెడ్డి, ఇమ్రాన్, వెంకీ, నాగేంద్ర, మోనా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రైతన్నలకు మేలు

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.







విజయవాడ **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** తాడేపల్లి ,సీఎం చంద్రబాబు పాలనలో రైతన్నలకు మేలు జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. వ్యవసాయాన్ని, రైతులను గాలికొదిలేశాడన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాడన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలు భారంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో జగన్ పాలనలో ఎందరో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే వ్యవసాయానికి మోటార్లు బిగించే కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుశారని మంత్రి తెలిపారు. రైతులకు మేలు కలిగేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నిచేపట్టారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తూ, డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందులో భాగంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.

### కష్టపడిన వారికే అందలం

గడిచిన 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలుపెరగని పోరాటం చేశారని మంత్రి సవిత కొనియాడారు. జిల్లాల్లో పర్యటించి రైతుల పడుతున్న కష్టాలపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. పార్టీలో కష్టపడేవారికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడు ప్రాధాన్యం ఇస్తుంటారని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన శ్రీనివాస రెడ్డికి చంద్రబాబు ప్రభుత్వం గురుతర బాధ్యతలు అప్పగించిందంటూ ఆయన మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నాయకులు వర్ల రామయ్య, పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారితనం పాటించాలి

- సమాచార హక్కు చట్టం కింద ఖచ్చితమైన సమాచారం అందించాలి

- డిఆర్ఓ ఏ.మలోల





అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** సమాచార హక్కు చట్టం కింద ఖచ్చితమైన సమాచారం అందించాలని, అధికారులు జవాబు దారితనం పాటించాలని డిఆర్ఓ ఏ.మలోల పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది రాజ్యాంగబద్ధ సంస్థ ద్వారా ఏర్పడిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రతి విషయం తెలియజేయడం ప్రభుత్వాధికారుల బాధ్యత అని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఏ పౌరుడు ఏ విషయం అడిగినా తప్పకుండా ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. ఆర్టిఐ చట్టం కింద అడిగిన విషయం మన కార్యాలయానికి సంబంధించినది కాకపోయినా వేరే కార్యాలయానిది అయినా కూడా దానిని గడువులోపు ఆ కార్యాలయాలకు ట్రాన్స్ఫర్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని తెలిపారు. నిబంధనల ప్రకారం 30 రోజుల్లోగా అడిగిన సమాచారం ఖచ్చితంగా అందించాలని, అందించే సమాచారం ఖచ్చితమైనది ఉండాలని, ఖచ్చితమైన సమాచారం అందిస్తే అప్పీల్ కి వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అధికారులు ఏదైనా దాచి పెట్టే ప్రయత్నం చేస్తే దానిపై అప్పీల్ కి వెళ్ళే అవకాశం ఉంటుందని, అటువంటిది కాకూడదన్నారు. ప్రతి ఒక్క అధికారి జవాబుదారితనం పాటించాలన్నారు. ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యత, పారదర్శకత గురించి, చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ పిఐఓ, ఏపి అధికారుల వివరాలకు సంబంధించిన బోర్డులను ప్రదర్శించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, ఆనంద్, డీఈవో ప్రసాద్ బాబు, జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిసి వీర్రాజు, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సర్వే ఏడి రూప్ల నాయక్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, హ్యాండ్లూమ్స్ ఏపిఎం బసవరాజు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ఎల్డిఎం నర్సింగరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు క్రిస్మస్ పండుగ జరుపుకునే
## ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు...

-అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్న క్రిస్టియన్ కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని అనుసరించి,ప్రేమ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈర్ష ద్వేషాలను పూర్తిగా పక్కన పెట్టాలని పాపాలకు దూరంగా ఉండాలని క్రీస్తు సూచించిన మార్గాలను అనుసరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణ కటాక్షాలు ఉండాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యం కలిస్తూ అన్ని జిల్లాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు. క్రిస్టియన్ పాస్టర్లకు గతంలో గౌరవ వేతనం నెలకు రూ. 5000 ఇచ్చేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 8000 కు పెంచిందనీ గుర్తు చేశారు. క్రిస్టియన్ సోదరులు జెరూసలేం వెళ్లే వారికి అప్పటి టిడిపి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. క్రైస్తవ విద్యార్థుల కోసం ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ వంటివి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## హోటల్స్ మరియు రెస్టారెంట్ లపై ఆకస్మిక తనిఖీ.

-విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ అధికారుల.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 24:** అనంతపురము విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ అధికారి వై .బి .పి .టి .ఎ .ప్రసాద్ వారి ఆదేశాలమేరకు విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారులు అనంతపురం అధికారులతో కలిసి ఆకస్మిక తనికఖ నిర్వహించారు తనిఖీ చేసిన హొటల్ , 1 పాకశాల హొటల్ మరియు 2లక్కీ-9 తాడిపత్రి బిర్యానీ ఫ్యామిలీ రెస్టారెంట్‌బీ ఎన్ హెచ్ -44 హైవే, అనంతపురము టౌన్ మరియు జిల్లా నందు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అపరిశుభ్రమైన వాతావరణము గమనించడం జరిగినది. తదుపరి చర్యల నిమిత్తం లిం.52 అఫ్ ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ యాక్ట్ చట్ట ప్రకారం ఫుడ్ శాంపిల్స్ ను తీసుకోవడం జరిగినది. అదే విధముగా అపరిశుభ్రమైన వాతావరణము గురించి మెరుగు పరుచుటకై నోటీసులు జారీ చేయడం జరిగినది. ఈ విధముగా ఇతర హొటల్ యజమానులు కూడా శుభ్రత పాటించని యెడల వారి పై కఠినమైన చర్యలను తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది. ఈ తనిఖలో పాల్గొన్న అధికారులు డీస్పీ,ఎం. నాగభూషణంబీ సీఐ, ఎస్. జమాల్ బాషబీ ఏవో:జె. వాసు ప్రకాష్ %ఛ% సిబ్బంది మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తస్లీమా పాల్గొన్నారు



## జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





అనంతపురం**(కదిలించే వార్త) డిసెంబర్ 24:** అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు, హాజరైన వారికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, జిల్లా పార్టీ నాయకులు కూచి హరి, సరిపుటి రమణ, లింగారెడ్డి, వడ్డే వెంకటేష్, కురుబ నారాయణస్వామి, మణికంఠ బాబు, మహిళా నాయకులు స్వప్నబీ వెంకటేష్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వచ్చారు.. మా కాలనీలో సమస్య తీరింది

-22వ డివిజన్ మరువకొమ్మ కాలనీ వాసుల హర్షం.

-మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో డ్రైనేజీ సమస్యలు చెప్పిన స్థానికులు

-ఎమ్మెల్యే ఆదేశాలతో డ్రైనేజీలన్నీ శుభ్రం



అనంతపురం(కదిలించే వార్త) డిసెంబర్ 24: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మా కాలనీకి వచ్చారు.. కాలనీలో ప్రధానంగా ఉన్న సమస్యలన్నీ తీరాయని 22వ డివిజన్ మరువకొమ్మ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమయంలో స్థానికులు డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. దీంతో ఎమ్మెల్యే దగ్గుపాటి డ్రైనేజీలను శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలను పూర్తి స్థాయిలో శుభ్రం చేశారు. ఎమ్మెల్యే చెప్పిన వెంటనే సమస్య పరిష్కారం కావడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఈ సమస్యల గురించి ఎవరికి చెప్పినా పట్టించుకోలేదని కాలనీవాసులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఇలాంటి ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని టీడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నియోజకవర్గంలో సభ్యత్వాలు నమోదుకు భారీగా విరాళాలు.

-తాజాగా నలుగురు నాయకులు 50 వేలు చొప్పున విరాళాలు

-అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కు విరాళాలు అందించిన నాయకులు

-సభ్యత్వ నమోదులో మరింత వేగం పెంచాలని ఎమ్మెల్యే సూచన



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 24: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదును చాలా మంది నాయకులు బాధ్యతగా తీసుకుని.. ముందుకు నడుస్తున్నారు. పార్టీకి సానుభూతిపరులుగా ఉండి.. సభ్యత్వాల నమోదు చేయించుకోలేని వారికి సాయం అందించేందుకు పెద్ద నాయకులు ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా భారీగా విరాళాలు అందిస్తున్నారు. తాజాగా అర్బన్ పరిధిలోని నాయకులు ఒక్కొక్కరు 50వేలు చొప్పున అందజేశారు. తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి, 27వ డివిజన్ ఇంచార్జ్ సుధాకర్ యాదవ్ 50వేలు, 45వ డివిజన్ టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్ చౌదరి, పొత్తురు వెంకటరమణ 50వేలు, మరో టిడిపి నాయకుడు సింగం రవి 50వేలు, 13వ డివిజన్ టీడీపి నాయకుడు బండి కాశీ విశ్వనాథ్ 50వేలు రూపాయలు సభ్యత్వాల నమోదుకు అందించారు. ఈ నలుగురు నాయకులు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి విరాళాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకుల్ని అభినందించారు. విరాళాలు ఇవ్వడంతో పాటు ఇంకా సభ్యత్వాలు నమోదు చేయించుకోని వారి వద్దకు వెళ్లి.. అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే మనం అనుకున్న లక్ష్యానికి చేరువ అవుతున్నామని.. ప్రతి ఒక్కరూ మరింత కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రాయల్ మురళి, బుగ్గయ్యచౌదరి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్ఎస్ఎఫ్ చందన్ కుమార్, మల్లికార్జున, రాము, కృష్ణ, భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, గైబు, రాజేష్, అస్లాం, కళ్యాణ్, మోహన్, సంతోష్, రఘు, అనీల్, యశ్వంత్, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు అమర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లుగా శివారు కాలనీలను నిర్లక్ష్యం చేశారు.

-వైసీపీ పాలన తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

-22వ డివిజన్ మరువకొమ్మ కాలనీలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే

-30ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల పట్టాలు త్వరలోనే ఇస్తామన్న ఎమ్మెల్యే



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 24: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరంలోని శివారు కాలనీలన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని... అందుకే అక్కడ సమస్యలు తాండవి స్తున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన 22వ డివిజన్ మరువకొమ్మ కాలనీలో పర్యటించారు. ఉదయమే స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్తూ సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, తాగునీరు, ఇళ్లపట్టాల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు ఇంత అధ్వానంగా ఉండటానికి కారణమేంటని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. అలాగే కాలనీలో ఒక ఎకరం స్థలంలో పార్కు, స్కూల్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. మరోవైపు కాలనీలో 30 ఏళ్లుగా ఇళ్ల పట్టాల సమస్య ఉందని చెప్పడంతో... వెంటనే దీనిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి.. త్వరలోనే పట్టాలు వచ్చేలా చూస్తానన్నారు. నగరంలో సమస్యలన్నీ ప్రాధాన్యత వారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. కాలనీలో పార్కు ఏర్పాటు చేయడంతో పాటు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నగరంలో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు జైబున్ని, మంజుల, ఈశ్వరయ్య, అల్లబకాష్, పుల్లన్న, దస్తగిరి, ఆనంద్, సూరి, మోహన్, నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిడిపి నాయకులు శ్రీదర్ రాయల్, టైలర్ సీనా, ఈడిగ నాగభూషణం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన రామాయణ నవదిన పఠణ శ్రవణ యజ్ఞం.



అనంతపురం,(కదిలించే వార్త) డిసెంబర్ 24: అనంతపురం నగరం కోర్టు రోడ్డు శ్రీ వరధాంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో జరిగిన నవదిన రామాయణ పఠణ శ్రవణ యజ్ఞం బుధవారం వైభవంగా ముగిసింది .80 మందికి పైగా భాగవత సమాజ సభ్యులు ఈ యజ్ఞంలో పాల్గొన్నారు .గత 16 నుంచి జరిగిన ఈ యజ్ఞంలో వావికొలను సుబ్బారావు రచించిన ఆంధ్ర వాల్మీకి రామాయణం పఠణం గావించారు . ముగింపు సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత రెండు మాసాల క్రితం ఇదే ఆలయంలో కమిటీ వారు భాగవత సప్తాహం ఏర్పాటు చేశారని ,మరల రామాయణం నవదిన పఠణ శ్రవణ యజ్ఞం నిర్వహించారని ఇది మంచి పరిణామమని కొనియాడారు . వాల్మీకి మహర్షి రామాయణం రచించిన కారణంగా మూడు యుగాలు గడిచిన ఆ మహోన్నతుని మనం స్మరించుకుంటున్నామంటే అది వాల్మీకి గొప్పతనం అని ప్రశంసించారు . దేవాలయాలలో ఇలాంటి ప్రవచనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆధ్యాత్మిక శక్తి సుసంపన్నమవుతుందని, భక్తుల రాకపోకలు పెరుగుతాయని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వరదాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి , కార్యదర్శి నాగేశం నాయుడు , నార్పల భాగవత సమాజ శాఖ అధ్యక్షులు తీగల నారాయణరెడ్డి ,ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి ,బొమ్మలాటపల్లి ఎర్రితాత ఆశ్రమ పీఠాధిపతి స్వామీజీ , రేనాటి నాగేశ్వర రెడ్డి ,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .



## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు..

గతవారం భారీ నష్టాలకు సోమవారం బ్రేకులు వేసి లాభాల బాట పట్టిన దేశీయ సూచీలు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. లాభనష్టాలతో దోబూచులాడాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు రాణించినప్పటికీ, మెటల్ స్టాక్స్ నష్టాల్లో ఉండడంతో సెన్సెక్స్ ఒడిదుడుకులు ఎదుర్కొంది. చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలను ఆర్జించింది. సోమవారం ముగింపు (78, 540)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్

# సంక్రాంతికి వస్తున్నాం!

రైతుల ముంగిట్లోకి రెండు వ్యవసాయ సంక్షేమ పథకాలు

యాసంగి నుంచి రైతు భరోసా అమలుకు సర్కారు నిర్ణయం

యాంత్రీకరణ పథకంతో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా సంక్రాంతి నుంచే

30న మంత్రివర్గ సమావేశం.. కీలక నిర్ణయాలకు ఆమోదం!

గడిచిన ఏడాదిలో రుణమాఫీకి ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం



హైదరాబాద్, : తొలి ఏడాది పాలనలో రుణమాఫీ పథకం అమలుకు పూర్తి ప్రాధాన్యమిచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండో సంవత్సరంలో రైతులకు సంబంధించిన ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. సంక్రాంతి పండుగకు రైతు భరోసా, యాంత్రీకరణ పథకాలను రైతుల ముంగిట్లోకి తీసుకొస్తోంది. రేషన్ కార్డులు లేనివారికి కొత్త కార్డులు పంపిణీ చేసే పథకాన్ని కూడా సంక్రాంతి నుంచే అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవలి అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో చర్చించిన అంశాలతోపాటు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, కొన్ని కొత్త సంక్షేమ పథకాలు కూడా సంక్రాంతి నుంచి అమల్లోకి రానున్నాయి. మొదటి సంవత్సరం వ్యవసాయ రంగంలో కీలకమైన రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన విషయం తెలిసిందే. నాలుగు విడతల్లో 25.36 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. దీంతో పాటు ఏడాదిలో ఒక విడత రైతుబంధు నిధులు కూడా విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో ఒక పంటకు రైతుబంధు ఇచ్చి, రెండో పంటకు ఎగ్గొట్టిందని, తాము తొలి ఏడాదిలో ఒక పంటకు పాతలెక్క ప్రకారం ఎకరానికి రూ.5 వేల చొప్పున రూ.7,500 కోట్లు రైతుబంధు ఇచ్చామని రేవంత్ సర్కారు వెల్లడించింది. ఇక రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేసి రెండో పంటకు ఎకరానికి రూ.7,500 చొప్పున పంపిణీ చేస్తామని ప్రకటించింది.

### ఉపసంఘం నివేదిక రాగానే రైతు భరోసా..

రైతు భరోసా పథకాన్ని సంక్రాంతికి అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా ప్రకటించిన విషయం విదితమే! శాసనసభ, శాసనమండలిలో ఇటీవల రైతు భరోసాపై చర్చ కూడా పెట్టారు. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నేతృత్వంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం కొన్ని జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని.. ఒకటి, రెండు సార్లు ఉపసంఘం భేటీ నిర్వహించి తుది నివేదిక ఇవ్వనుంది. అనంతరం దానిపై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదించనున్నారు. మార్గదర్శకాలు ఖరారు చేసి... ఉత్తర్వులు జారీచేయనున్నారు. జనవరి 10 లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. అయితే యాసంగి సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. రైతులు వరి నార్లు పోశారు. అక్కడక్కడ నాట్లు వేస్తున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసే రైతులు ఇప్పటికే విత్తనాలు వేశారు. ఈ నేపథ్యంలో విధి విధానాలు ఖరారుచేసి.. యాసంగి సాగు ఊపందుకోకముందే.. రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో ఎకరానికి రూ. 5 వేలు చెల్లించగా... ఇప్పుడు 50 శాతం పెంచి, ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయనున్నారు. అంటే రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా పథకంలో చెల్లిస్తారు. సంక్రాంతి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుండటం గమనార్హం.

### యాసంగి నుంచి వ్యవసాయ యాంత్రీకరణ

కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే... వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసింది. 2018 నుంచి 2023 వరకు రైతులకు ఏ పనిముట్లు కూడా సబ్సిడీపై పంపిణీ చేయలేదు. విత్తన సబ్సిడీలను కూడా ఎత్తివేసింది. కేవలం రైతుబంధు, రైతుబీమా పథకాలకే పరిమితమైంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. కేంద్రప్రభుత్వ మద్దతుతో యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయనుంది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవీవై) పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆర్థిక సాయం చేస్తోంది. 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు చెల్లిస్తే సరిపోతుంది. ఈమేరకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.26 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు తన వాటాగా జమ చేసింది. మొత్తం రూ. 46 కోట్లతో యాంత్రీకరణ పథకం యాసంగి నుంచి పట్టాలెక్కనుంది. వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల ద్వారా కాకుండా.. నేరుగా వ్యవసాయశాఖ ద్వారా యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్లు, పసుపు ఉడకబెట్టే బాయిలర్లు, మొక్కజొన్నలు ఒలిచే మెషిన్లు, హార్వెస్టర్లు, పత్తి తీసే యంత్రాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు, మామిడి కాయలు కోసే యంత్రాలు, గడ్డికట్టలు కట్టే బేలర్లు, ఎంబీ నాగళ్లు.. తదితర పనిముట్లను రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. వారం, పది రోజుల్లో మార్గదర్శకాలు రూపొందించి సంక్రాంతికి పథకాన్ని ప్రారంభించనున్నారు.

### కొత్త రేషన్‌కార్డులూ సంక్రాంతికే...

కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను కూడా సంక్రాంతి నుంచే ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉభయసభల్లో ప్రకటించారు. కొత్త రేషన్‌కార్డులకు సుమారు 10 లక్షల దరఖాస్తులు రాగా, ఇప్పటికే ఉన్నకార్డు ల్లో అదనంగా సభ్యుల చేర్పులకు 26 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కసరత్తుచేసి సంక్రాంతి నుంచి కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పులు, చేర్పులు చేసి, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని డిజిటల్ కార్డులను పంపిణీకి చర్యలు చేపట్టనున్నారు.

### 30న క్యాబినెట్ భేటీ

రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 30న సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ భేటీ నిర్వహించనున్నారు. ఇటీవల తన పుట్టినరోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్టకు వెళ్లి.. లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకున్నారు. యాదగిరిగుట్టకు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 20 మందితో బోర్డు ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రాథమిక నిర్ణయం తీసుకోగా.. మంత్రివర్గ సమావేశంలో చర్చించి బోర్డు ఏర్పాటుకు ఆమోదముద్ర వేయనున్నారు. అదే క్రమంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ.. తదితర సంక్షేమ పథకాలపై కేబినేట్ భేటీలో చర్చించనున్నారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ




అనంతపురం జిల్లా, క్రైమ్,(కదిలించే వార్త) డిసెంబర్ 24 : ప్రస్తుత పరిస్థితుల్లో సిసి కెమేరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిసికెమేరాలు బాగా దోహదపడుతాయన్నారు. పెద్దవడగూరు మండల కేంద్రంలో నూతనంగా అమర్చిన సిసికెమేరాలను ఈరోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం... పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫ్యాక్షన్ ప్రభావిత



గ్రామాలపై ప్రత్యేక నిఘా వేసి ఎలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పల్లెనిద్రలు నిర్వహించడం, తరుచూ గ్రామాలను సందర్శించి తాజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేసి నియంత్రించాలని సూచించారు. హైకోర్టు సూచనల నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. మట్కా, పేకాటల కట్టడికి కృషి చేయాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాదకబాధకాలపై ఆరా తీశారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులపై దృష్టి పెట్టాలి. సమస్యలు సృష్టించే వారి పట్ల నిఘా పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

# న్యూఢిల్లీలో ఎన్డీయే నేతల బేటీ..
# హాజరుకానున్న సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ, డిసెంబర్ 24: మరికొద్ది మాసాల్లో ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సమావేశం కానున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో వీరంతా భేటీ కానున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు లేదా సాయంత్రం 4.00 గంటలకు వీరు సమావేశమయ్యే అవకాశముందని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమావేశానికి టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు సైతం హాజరుకానున్నారు. అందుకోసం మంగళవారం రాత్రి 7.30 గంటలకు ఆయన ఢిల్లీ చేరుకోనున్నారు. అయితే ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలు, దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలుతోపాటు పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలు, తదుపరి కార్యాచరణపై ఎన్డీయే నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అలాగే జమిలి ఎన్నికల బిల్లు, ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన నూతన సంస్కరణలపై సైతం చర్చించే అవకాశముందని సమాచారం. మోదీ సారథ్యంలో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం మూడోసారి ఎన్డీఏ నేతలు బుధవారం న్యూఢిల్లీలో భేటీ కానున్నారు. అదే విధంగా మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా.. ఈ నేతలు సమావేశం అవుతున్నారు. ఇక ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నత తరుణంలో.. ఆయా రాష్ట్రాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సైతం ఈ భేటీలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు చర్చించనున్నాయి. మరోవైపు ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు నిరసన కొనసాగుతోంది. దీనిపై చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. ఇంకోవైపు డిసెంబర్ 25వ తేదీ. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ జయంతి. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని ఆయన సమాధికి సమీపంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఉదయం జరుగుతుంది. అనంతరం ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సమావేశం కానున్నారు.

### రేవతి భర్తకు ఉద్యోగం.. దిల్ రాజ్ కీలక ప్రకటన
### బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో పలు విడతలుగా లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ 240 స్థానాలను గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ (ఎస్), జేడీ (యూ), లోక్ జన శక్తి (రామ్ విలాస్ పాశ్వాన్) తదితర పార్టీల మద్దతు తీసుకుంది. దీంతో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఇక ఈ ఏడాది ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ భాగస్వామ్య పక్షాలు విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# 'జమిలి'తో అధికారాల ఏకీకరణ

'ఒకే దేశం, ఒకే ఎన్నిక' నినాదంతో జమిలి ఎన్నికలకు రంగాన్ని సిద్ధం చేయడానికి మోదీ ప్రభుత్వం పార్లమెంటులో బిల్లులను ప్రవేశపెట్టింది. ఇవి ఆమోదం పొందితే పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. సహజంగానే ఈ అంశంపై కూడా అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం వాదోపవాదాలు చేస్తున్నాయి. అయితే సాధారణ ప్రజల స్పందన భిన్నంగా ఉంది. ప్రజాస్వామ్య సూత్రాలు, విలువలు, వాటి స్ఫూర్తి, ఆచరణ ప్రాధాన్యతను కోల్పోయి కేవలం మనీ, మీడియా, మూక బలాలు ప్రాబల్యం వహిస్తూ, మొత్తం ఎన్నికల ప్రక్రియే ఒక ప్రహసనంగా మారిన ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలు ఏ రూపంలో జరిగినా ఏం ఫాయిదా? అనే ప్రతిస్పందన వినిపిస్తుంది. అసలు జమిలి అంశం నేడు ఎందుకు ముందుకు వస్తోంది? దీని వెనుకనున్న అసలు ఉద్దేశ్యాలేమిటి? వంటి ముఖ్య ప్రశ్నలు వేయడం చాలా అవసరం. జమిలి ఎన్నికలకు అనుకూలంగా మూడు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. పలుమార్లు జరిగే ఎన్నికల వలన అధిక ఆర్థిక వ్యయం అవుతోందని, జమిలితో గణనీయంగా ఎన్నికల ఖర్చును తగ్గించవచ్చునని, దేశ జీడీపీలో అదనంగా 10 శాతం వృద్ధి ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కానీ వీరు ఈ వాదనకు తగిన పరిశోధనలనుగానీ, సముచిత డాటా ఆధారిత రుజువులనుగానీ చూపించలేదు. కేవలం సాధారణ తర్కాన్ని ఉపయోగించడం, కొన్ని దేశాల ఎన్నికలను ఉదహరించడం జరిగింది. వాస్తవానికి ఎన్నికల నిర్వహణకు అయ్యే ప్రభుత్వ ఖర్చుకంటే బడా పార్టీలు ఓటర్లకు ఎర వేయడానికి అనేక రెట్లు ఎక్కువ ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల అక్రమ ధనాన్ని అరికట్టే చర్యలు చేపడితే అందరూ హర్షిస్తారు. అలాగే ఎక్కువసార్లు ఎన్నికల షెడ్యూళ్ళను ప్రకటించే సందర్భాలలో అమలుచేసే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోరల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వలన ప్రభుత్వ పాలనకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అనేక ఆటంకాలు వస్తున్నాయని కూడా చెప్పడం జరుగుతోంది. అయితే వాస్తవం ఏమిటి? ఎన్నికల షెడ్యూళ్ళను ప్రకటించిన తరువాత ఓటర్లను ప్రలోభపెట్టే కొత్త పథకాలు, ప్రాజెక్టుల ప్రకటనలను మాత్రమే ఎంసీసీ నిషేధిస్తుంది. అంతేకాని అప్పటికే అమలులోనున్న వాటిపై ఎలాంటి పరిమితులను విధించదు. ఇక ఎన్నికల సందర్భంగా చేపట్టే ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పోలీసు లేదా సైనిక దళాలను నియమించడం తదితర విషయాలలో ఒకేసారి జరిగినా, ఎక్కువసార్లు జరిగినా పెద్ద మార్పేమీ ఉండదు. ఇవన్నీ ప్రజలను ఒప్పించడానికి పైకి చెబుతున్న వాదనలు. వీటి సత్యాసత్యాలను అటుంచి, మనదేశ సామాజిక వ్యవస్థ నిర్మాణంలోని వైవిధ్యాన్ని, బహుళత్వాన్ని, ప్రాంతీయ వ్యత్యాసాలను దృష్టిలో పెట్టుకొని జమిలి ఎన్నికల అంశాన్ని పరిశీలిస్తే అసలు విషయం స్పష్టమవుతుంది. అది జాతీయ పెట్టుబడి ఆధిపత్యానికి, ప్రాంతీయ పెట్టుబడి ఆకాంక్షలకు మధ్యనున్న వైరుధ్యం. దీని రాజకీయ వ్యక్తీకరణే జాతీయ స్థాయిలోని పార్టీలకు ప్రాంతీయ పార్టీలకు మధ్య పోటీలు, ఘర్షణలు, బేరసారాలు, లొంగుబాట్లు, కాళ్ళబేరాలు. ఈ వైరుధ్యం మన దేశ ఆర్థిక అభివృద్ధిలో, రాజకీయ పరిణామంలో వివిధ దశలగుండా పయనిస్తూ వస్తోంది. మొదట స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ప్రాంతీయ పెట్టుబడి ఒక శక్తిగా రూపొందని కాలంలో జాతీయ పెట్టుబడి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఏకఛత్రాధిపత్యం వహించింది. అనంతర కాలంలో ముఖ్యంగా 1970 దశకం పూర్వార్థం నుంచి ప్రాంతీయ పెట్టుబడుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు రాజకీయ రంగంలో ఆవిర్భవించి, రాష్ట్రాల ఎన్నికల పోటీలో గెలిచి అధికారాన్ని చేపట్టాయి. అప్పటి నుంచి ఈ వైరుధ్యం తీవ్ర రూపం దాల్చడం కనిపిస్తుంది. అప్పటికి జాతీయంగానూ, దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ అపఖ్యాతిపాలు కాగా, దానికి ప్రత్యామ్నాయంగా అదే జాతీయ పెట్టుబడికి ప్రాతినిధ్యం వహించే మరొక జాతీయ పార్టీ ఆవిర్భావానికి జనతా పార్టీ రూపంలో చేసిన ప్రయోగం కూడా ఆ వైరుధ్యాన్ని టాకిల్ చేసే క్రమంలో జరిగింది. దీని ద్వారా అమెరికా, ఇంగ్లండ్‌ల తరహాలో ద్విపార్టీ పాలనను ప్రతిష్ఠించే ప్రయత్నం ప్రారంభమైంది. అంటే ఒక జాతీయ పార్టీ ప్రజల్లో పరపతిని కోల్పోయినప్పుడు మరొక జాతీయ పార్టీని ఛాంపియన్‌గా ఆకాశానికెత్తి అధికారంలోకి తేవడం.

# పాఠశాలల అభివృద్ధికి పీఎం ఎస్ఆర్ఐ పథకంలో జిల్లాకు ఐదు కోట్లు కేటాయింపు

**తొలివిడత 22 పాఠశాలలకు ఐదు కోట్ల రూపాయల కేటాయింపు**

**ల్యాబ్స్, లైబ్రరీ గదులు తదితర పనులు చేసేలా ప్రణాళిక.. రెండో విడతలో మరిన్ని**

భీమవరం రూరల్, : ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంతో (పీఎం ఎస్ఆర్ఐ) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధుల వరద పారనుంది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు చేసే అభివృద్ధితోపాటు కేంద్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలలను ఎంచుకుని పీఎం ఎస్ఆర్ఐ పథకం ద్వారా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది. మండలానికి ఒకటి చొప్పున జిల్లాలో మొదట విడతగా 22 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. రూ.5 కోట్లను కేటాయించి వీటిని అభివృద్ధి చేయనున్నారు. విద్యా బోధనలో భాగంగా అన్ని సౌకర్యాలు అందించే దిశగా ఈ పథకం అమలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం ఇప్పటికే అన్ని పాఠశాలలను అభివృద్ధి చేసింది. జిల్లాలో 1375 ప్రభుత్వ పాఠశాలల్లో 99 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి ఉన్నత విద్యను అందించడంతోపాటు ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. పీఎం ఎస్ఆర్ఐ పథకం ద్వారా అవసరం ఉన్నచోట తాగునీటి ఆర్వో ప్లాంట్‌లు, లైబ్రరీ రూమ్‌లు, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లు, కిచెన్ గార్డెన్ ఫినిషింగ్‌లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానల్స్ వంటి అభివృద్ధి పనులు చేయనున్నారు. సైకిల్ ర్యాంప్‌లతోపాటు క్రీడా మైదానంలో ఫుట్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడల కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తారు. మొదటి విడత ఎంపికైన పాఠశాలల్లో పనులన్నీ పూర్తయ్యాక 2వ విడత మరికొన్నింటిని ఎంపిక చేసి అభివృద్ధి చేయనున్నారు. ఈ పథకం ద్వారా కేటాయించిన నిధులతో పనులు చేయనున్నట్లు సమగ్ర శిక్ష డీఈ శక్తీశ్వరరావు తెలిపారు.

### ఎంపికైన పాఠశాలలు

తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూలు, తణుకు జడ్పీ హైస్కూ లు, ఇరగవరం జడ్పీ హైస్కూలు, చినకాపవరం జడ్పీ హైస్కూలు, ఆకివీడు జడ్పీ హైస్కూలు, కలవపూడి జడ్పీ హైస్కూలు, పెనుమంట్ర జడ్పీ హైస్కూలు, ఆచంట వేమవరం ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ స్కూల్, ఎల్‌బీ చర్ల ఉన్నత పాఠశాల, పెంటపాడు జీహెచ్ఎస్ పాఠశాల, యండగండి పీహెచ్ఎస్ పాఠశాల, గూట్లపాడు జడ్పీ హైస్కూలు, భీమవరం జేఎల్‌బీ గరల్స్ ఉన్నత పాఠశాల, మోగల్లు జడ్పీ హైస్కూలు, కవిటం జడ్పీ హైస్కూలు, పాలకొల్లు బిఆర్ఎంవి మునిసిపల్ ఉన్నత పాఠశాల, కరగట్ల ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్, బల్లిపాడు జడ్పీ హైస్కూలు, వీరవాసం జడ్పీ హైస్కూలు, వేమవరం జడ్పీ హైస్కూలు, శివదేవుని చిక్కాల జడ్పీ హైస్కూలు, మోగల్తూరు జడ్పీ హైస్కూలు ఉన్నాయి.

### ప్రత్యేక దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం



**ఇప్పటికే క్వాలిఫై లెక్చరర్ల ఏర్పాటుకు నిర్ణయం**

**ఒకటి నుంచి మధ్యాహ్న భోజనం ఏర్పాటు**

**ల్యాబ్‌లు, అదనపు గ్రూపులపైనా దృష్టి పెట్టాలి**

భీమవరం రూరల్, : విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చి, ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం ప్లస్ టూ జూనియర్ కళాశాలల అభివృద్ధికి, వాటిలో సౌకర్యాలు పెంచాలి. గత ఏడాది వరకు ప్లస్ వన్ మహిళా జూనియర్‌కళాశాలలుగానే కొనసాగాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం అదనంగా కో%-%ఎడ్యుకేషన్ ప్లస్ వన్ జూనియర్ కళాశాలలుగా మరికొన్ని కళాశాలలను అందుబాటులోకి తీసుకువచ్చింది. విద్యార్థుల సంఖ్య కొంత పెరిగినప్పటికీ కళాశాలల్లో విద్యకు సంబంధించి సౌకర్యాలు మరికొన్ని అందుబాటులోకి తీసుకువస్తేనే అవి రానున్న రోజుల్లో విద్యార్థులకు ఆకర్షణగా నిలుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో 25 ప్లస్ వన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా వీటిలో 16 ప్లస్ వన్ మహిళా జూనియర్ కళాశాలలుగా, 9 కో%-%ఎడ్యుకేషన్ కళాశాలలుగా కొనసాగుతున్నాయి. వీటిలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం కింద 470 మంది విద్యార్థులు చదువుతున్నారు.

### సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్లస్ వన్ మహిళా జూనియర్ కళాశాలలు రెండేళ్ల క్రితం అందుబాటులోకి తీసుకువచ్చినా విద్యార్థులకు కావలసిన ప్రొఫెసర్లు గాని, ఎక్విప్‌మెంట్స్, ల్యాబ్‌లు ఏవీ ఏర్పాటు చేయలేదు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులతోనే విద్యాబోధన చేయించడంతో ఉత్తీర్ణత శాతం 20 శాతం లోపుగా నిలిచింది. దీంతో మరుసటి సంవత్సరం విద్యార్థుల చేరిక సంఖ్య పెద్దగా లేకపోయింది. ఎంపీసీ, సీఈసీ గ్రూపుల వరకే పరిమితం చేయడంతో ఇతర గ్రూపుల్లో చేరాలనుకున్న విద్యార్థులు ఈ కళాశాలల వైపు చూడకుండా ప్రైవేట్‌బాట పట్టారు. ప్రభుత్వ పాఠశాల నుంచి పదో తరగతి పూర్తి చేసుకుని బయటకు వచ్చినా ఈ కళాశాలల్లో బాలురకు చేరే అవకాశం లేనందున వారు ప్రైవేట్ వైపు వెళ్ళాల్సి వచ్చింది. ఇన్ని విధాలుగా ప్లస్ వన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు ఆకర్షణగా గత వైసీపీ ప్రభుత్వంలో నిలువలేక పోయాయి. కళాశాలలు పదిలోపు విద్యార్థులతోనే సాగాయి.

### కూటమి ప్రభుత్వం రాకతో..

ప్లస్ వన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దృష్టి పెట్టింది. ఎడ్యుకేషన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు నోట్ పుస్తకాలను ఉచితంగా అందించింది. దాతల సహకారంతో విద్యార్థులకు యూనిఫామ్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు మధ్యాహ్న భోజనం పథకం అమలులోకి రానుంది. పాఠశాలల్లో ఎంపీసీ, సీఈసీ గ్రూపులు మాత్రమే నిర్వహిస్తున్నాయి. బైపీసీ, ఒకేషనల్ వంటి గ్రూపులు ఈ కళాశాలల్లో అందుబాటులోకి తెస్తే బాగుంటుంది. ఫ్యాకల్టీని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ల్యాబ్‌లను, కంప్యూటర్ సౌకర్యాన్ని తీసుకురావాలి. ఇవన్నీ వచ్చే విద్యా సంవత్సరంలోగా అందుబాటులోకి వస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే అతి చేరువలోనే ఇంటర్ ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా ఉంటుంది. ప్రస్తుతం ప్రైవేట్ ఇంటర్ విద్యా సంస్థల్లో రెండేళ్లు చదువుకోవాలంటే లక్షకు పైగా సొమ్ము చెల్లించాల్సి వస్తోంది. గ్రామాల వారీగా అందుబాటులో ఉన్న ఈ ప్లస్ వన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పల్లెల్లో విద్యార్థులకు ఉపయోగకరంగానే ఏర్పాటు చేసినట్లు అవుతుంది.

### ప్రతిభ కనబరుస్తున్నారు

దిరుసుమర్రు ప్లస్ వన్ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరుస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. వారికి ఉత్తీర్ణత పెంచే దిశగా స్పెషల్ మెటీరియల్ ఇస్తున్నాం. బోధనలో ప్రణాళికగా ముందుకు సాగుతున్నాం. ఉపాధ్యాయులందరూ కలిసి యూనిఫామ్ ఏర్పాటుచేశాం. ఈ ఏడాది టెక్స్ట్, నోట్ బుక్‌లు ప్రభుత్వం అందించడం విద్యార్థులకు సహకారంగా నిలిచింది.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు నాయుడు..

తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సాయంత్రం ఢిల్లీలోని కీలక కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో జరిగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. వాజ్‌పేయ్ రాజకీయ మార్గదర్శకత్వం, దేశభక్తి, వంటి అనేక సేవలను గుర్తు చేసుకునేందుకు ఈ వేడుక నిర్వహిస్తున్నారు.

### అంశాలపై చర్చ..

వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా ఆయనకు చంద్రబాబు నివాళులర్పించనున్నారు. ఆయన రాజకీయ ఆశయాలను కొనసాగించే క్రమంలో భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలను ఎలా పటిష్టం చేయాలనే అంశంపై చర్చలు జరగనున్నాయి. అయితే 1980 నుంచి 2004 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వాజ్‌పేయ్, ఆ సమయంలో బీజేపీని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని చెప్పవచ్చు. ఆయన నాయకత్వంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.



### ఎన్డీయే కూటమిని

ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిలో భాగమైన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు, బీజేపీ నేతలు పాల్గొని, దేశ రాజకీయాలపై సమీక్ష, చర్చలు జరిపే అవకాశం ఉంది. తెలుగు దేశం పార్టీ జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిని మరింత బలోపేతం చేయడానికి పలు అంశాలను ప్రస్తావించవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీఎం పర్యటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వంతో ఉన్న సంబంధాల పరంగా కూడా ఎంతో ప్రాధాన్యం కలిగి ఉందని చెప్పవచ్చు.

# ప్రభుత్వ సొమ్ము బొక్కేశారు..

**రూ. 2.30 కోట్ల పంచాయతీ సొమ్ము పక్కదారి**

**సస్పెన్షన్ కోసం ప్రభుత్వానికి సిఫారసు**

**చిన అమిరం పంచాయతీలోనూ దందా**



భీమవరం, : పంచాయతీలో లక్షలాది రూపాయలు పక్కదారి పట్టించిన ఘనుడు అతడు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయన చెప్పిందే వేదం. కార్యదర్శులుగా ఉంటూ కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన సాగిరాజు కిశోర్ గోపాలకృష్ణంరాజు(కిశోర్ రాజు), బి.జయరాజులపై జిల్లా అధికార యంత్రాంగం కొరడా ఝుళిపించింది. పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జాల్లా కలెక్టర్ ఇటీవల ఆదేశాలు జారీచేశారు. నిధులు పక్కదారి పట్టించడంలో వెనుక ఉన్న సూత్రదారులపైనా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. భీమవరం రూరల్ మండలం రాయలం పంచాయతీలో వైసీపీ ప్రభుత్వంలో కిశోర్ రాజు, బి.జయరాజులు కార్యదర్శులుగా వ్యవహరించారు. వీరి హయాంలో రూ.2.30 కోట్లు ఆస్తి పన్ను పక్కదారి పట్టింది. ముందుగా జయరాజు కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ తర్వాత కిశోర్ రాజు ఇన్‌ఛార్జ్‌గా కొనసాగారు. కిశోర్ రాజు ఏకంగా రూ. 1.30 కోట్లు తన సొంత అకౌంట్‌లో జమ చేసుకున్నట్టు జిల్లా అధికారుల విచారణలో తేలింది. వీరికి జూనియర్ అసిస్టెంట్ సహకరించారు. ముగ్గురిపైనా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కిశోర్ రాజుపై అరెస్ట్‌వారెంట్ కూడా జారీ అయినట్టు సమాచారం. అవినీతి దందాలో కార్యదర్శి కిశోర్ రాజు ప్రమేయం ఎక్కువగా ఉందని అధికారులు గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏజన్సీ ప్రాంతానికి ఆయనను బదిలీ చేశారు. పోలవరం నియోజకవర్గంలోని కుక్కునూరు మండలానికి బదిలీపై వెళ్లారు. ఇదే జిల్లాలో ఉండేందుకు కిశోర్‌రాజు చేయని ప్రయత్నం లేదు. అయినా జిల్లా అధికారులు అతని దందాను ముందుగానే పసిగట్టారు. ఏజన్సీ ప్రాంతానికి బదిలీ చేసేశారు. అలాగే పాలకొల్లు ఏరియా హాస్పిటల్లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుంచె మురళి వెంక ట తులసీధర్ (26)ను ప్రభుత్వ నిధులు దుర్వినియోగం, చెక్కుల ఫోర్జరీ కేసులో శనివారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 62లక్షల వరకు నిధులు దుర్వినియోగం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేషెంట్ కేర్ అకౌంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్‌మెంట్ సొసైటీ అకౌంట్, పి.ఎఫ్.ఎం.ఎస్ అకౌంట్‌లకు సంబంధించి లావాదేవీల విషయంలో నిధులు దుర్వినియోగం బయటపడింది.

### రాయలం ఆదాయం రూ. కోటి

రాయలం గ్రామ పంచాయతీలో ప్రతిఏటా ఆస్తి పన్ను రూపంలో కోటి రూపాయలు ఆదాయం వస్తుంది. ముందుగా జయరాజు అవతవకలకు తెరతీశారు. ఆ తర్వాత ఇన్‌చార్జిగా వచ్చిన కార్యదర్శి కిశోర్ రాజు అవినీతిని తారాస్థాయికి తీసుకువెళ్లారు. ఆస్తిపన్నును వసూలు చేసి ఏకంగా రూ.1.30 కోట్లు తన సొంత అకౌంట్‌లో వేసుకున్నట్టు అధికారుల విచారణలో తేలింది. అవినీతికి పాల్పడ్డ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని పంచాయతీ రాజ్ కమిషనర్‌కు జిల్లా అధికారులు లేఖ రాశారు.

### పన్ను ఎందుకు కట్టాలి..

రాయలం గ్రామ పంచాయతీ నైసర్గికంగా భీమవరం పట్టణంలో కలిసిపోయింది. అక్కడే అపార్ట్‌మెంట్‌లు వెలు స్తున్నాయి. స్థలాలు ధరలు భీమవరంతో పోటీ పడుతున్నా యి. ప్లాన్‌లకు డిమాండ్ ఉంటోంది. ప్రతిఏటా కోటి రూపాయల ఆస్తి పన్ను వస్తుందంటే పంచాయతీ సామర్థ్యం ఎంతగా ఉందో అర్థమవుతుంది. కార్మదర్శుల అవినీతి భాగో తం తర్వాత పన్ను చెల్లించడానికి ప్రజలు ఎదురుతిరు గుతున్నారు. సొంతంగా సొమ్ములు తినేయడానికా పన్ను చెల్లించాలంటూ ప్రశ్నిస్తున్నారు. రాయలం పంచాయతీలో పన్ను వసూలు చేయడం ఇప్పటి సిబ్బందికి సవాల్‌గా మారింది. పంచాయతీలో గత రికార్డులన్నీ జిల్లా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తి చేశారు.

### దందా అంతా ఇంతా కాదు!

నాటి ఎమ్మెల్యే భరోసా వల్లే కార్యదర్శులు ప్రత్యేకంగా కిశోర్ రాజు బరితెగించారు. చిన అమీరం గ్రామ పంచా యతీకి రెగ్యులర్ కార్యదర్శిగా పనిచేశారు. రాయలం గ్రామ పంచాయతీకి ఇన్‌చార్జిగా కొనసాగారు. రెండు పంచాయ తీలు భీమవరం పట్టణానికి ఆనుకునే ఉన్నాయి. భీమవరం అంతా ఆ రెండు పంచాయతీల్లో విస్తరించింది. చిన అమి రం గ్రామ పంచాయతీలోనూ కిశోర్‌రాజు దందా అంతా ఇంతా కాదు. అక్రమ లేఅవుట్‌లలో ప్లాన్‌లు తీసుకోకు ండానే ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించారు. వైసీపీ హయాంలో రూరల్ మండల ప్రజాప్రతినిధి చినఅమిరంలో నాన్ అవుట్ వేస్తే జిల్లా పరిషత్ నిధులతో రహదారి వేసేందుకు పూర్తి సహకారం అందించారు. సదరు రహదా రిని స్థల యజమానులు పంచాయతీకి రాసిచ్చారు. పంచా యతీ అనుమతి లేనిదే జిల్లా పరిషత్ నిధులతో రహదారి వేయడానికి వీలులేదు. పంచాయతీ స్థలం కాబట్టి రహదారి వేశామంటూ కార్యదర్శి కిశోర్ రోజు తనను ప్రశ్నించిన వారికి వింత సమాధానం ఇస్తూ వచ్చారు. కానీ అక్కడ నివాసాలు లేవు. అయినా రహదారి వేయడంలో కార్యదర్శి ప్రధాన భూమిక వహించారు. అప్పటి ఎమ్మెల్యే సహకారం వల్లే కార్యదర్శి కిశోర్ రాజు రాయలం, చిన అమిరం పంచాయతీలో పెద్దమొత్తంలో సొమ్ములు కాజేసుకున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా చినఅమిరం పంచాయతీలోనూ విచారణ సాగుతోంది. అక్కడ ఎంత నిధులు దుర్వినియోగం అయ్యాయో విచారణ తర్వాత వెల్లడి కానుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710